తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

మంగళవారం 23 డిసెంబర్ 2025

పేజీలు : 8




కొండమల్లేపల్లి మండల పరిధిలోని గౌరికుంట తండ గ్రామంలో నూతన సర్పంచుగా రామావత్ దీప్ లాల్, ఉప సర్పంచుగా సభావత్ అనిత, వార్డు సభ్యులు వినోద్, కాంసేలి, జైల్ సింగ్, వినోద్, మంజుల, బావోజీ, ఆర్. మంజుల లను సోమవారం గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ సెక్రటరీ నూతన పాలకవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకవర్గం గ్రామపంచాయతీ కార్యాలయంలో కొలువు దీరింది. గౌరికుంట తండ గ్రామ నూతన పాలకవర్గానికి స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.

## వార్డు అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తా

**చౌటుప్పల్ డిసెంబర్ 22(జనం సాక్షి)**
వార్డు అభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేస్తానని యర్ర సువర్ణ అంజయ్య అన్నారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శిల పర్యవేక్షణలో పీపల్ పహాడ్ 1వ వార్డు సభ్యురాలిగా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిజేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన వార్డు ఓటర్లందరికీ ధన్యవాదాలు తెలిపారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.





## గుర్రం తండా అభివృద్ధికి కృషి

**సూర్యాపేట (జనంసాక్షి):**
గుర్రం తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని గుర్రంతండా గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన ధరావత్ వినోద్ కుమార్ అన్నారు.సోమవారం గుర్రం తండా నూతన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఇచ్చిన హామీల అన్నింటిని నెరవేరుస్తానని అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు.



## కుటుంబ తగాదాలతో వివాహిత అదృశ్యం

**మిర్యాలగూడ, డిసెంబర్ 22,(జనంసాక్షి)**
.భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్తానంటూ బయటికి వెళ్లిన వివాహిత అదృశ్యమైనట్లు ఆమె తండ్రి సోమవారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన మెరుగు వసంత కుమార్ పెద్ద కుమార్తె అయిన ధార విరిజ ను పది సంవత్సరాల క్రితం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన ధార సంతోష్ కు ఇచ్చి వివాహం జరిపించారు. వారికి ముగ్గురు సంతానం కాగా గత నెల రోజులుగా విరిజకు అమ్మ భర్త సంతోష్ కు మధ్య కుటుంబ విషయంలో గొడవలు జరుగుతూ ఉండేవని, అదే క్రమంలో ఈనెల 20వ తారీకున సంతోష్ తో గొడవపడిన విరిజ తన పుట్టింటికి వెళుతున్నానని చెప్పి ఇంటిలో నుండి వెళ్ళిపోయింది. రెండు రోజులైనప్పటికీ అటు పుట్టింటికి కానీ, గూడూరు గ్రామానికి కానీ రాకపోవడంతో విరిజ తండ్రి వసంత కుమార్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై మలికంటి లక్ష్మయ్య తెలిపారు. విరిజ ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ ఐ కోరారు.

కొండమల్లేపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఆరో వార్డు సభ్యుడిగా ఊరె నరేష్ ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు. వార్డు సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ డాక్ నాయక్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతనంగా సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన పసునూరి యుగేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఆరో వార్డు సభ్యుడుగా ఘన విజయం సాధించి పదవి బాధ్యతలు స్వీకరించిన ఊరె నరేష్ ను ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు, వివిధ వ్యాపార సంఘాల ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, ఆత్మీయులు శ్రేయోభిలాషులు వారికి అభినందనలు తెలిపారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.



## విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ల్ లో వైద్య శిబిరాల పరిశీలన

✧ ఔషధాలు, అంబులెన్స్ ల నందు ప్రత్యేక వైద్య బృందాలను ఉంచాలి

✧ డి ఎం హెచ్ ఓ డాక్టర్ తుకారామ్ రాథోడ్

**బూర్గుంపహాడ్ డిసెంబర్ 22 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ జూనియర్ కళాశాలలో జరిగిన జాతీయ విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ల్ కార్యక్రమంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ పరిశీలించారు. ఈ వైద్య శిభిరాలలో మొరంపల్లి బంజర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ తుకారామ్ రాథోడ్ బూర్గంపహాడ్, గౌతమీపురం గ్రామాలలో జరుగుతున్న కుష్ఠ వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమంలో భాగంగా సర్వేను పరిశీలించారు. భద్రాచలం జిల్లా ఉప వైద్య, ఆరోగ్య కార్యాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం నందు నిర్వహించనున్న వైద్య, ఆరోగ్య శిబిరాలపైన డివై డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీధర్ నిర్వహిస్తున్న





సమావేశంను సమీక్ష చేశారు. ఈ సమీక్షలో ఔషధాలు అందుబాటులో ఉంచాలని, అంబులెన్స్ ల నందు ప్రత్యేక వైద్య బృందలను ఉంచాలని, వైద్య సిబ్బందికి అవసరాల నిమిత్తం రెండు గదులు అందుబాటులో ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సైదులు, ప్రోగ్రామ్ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులతో కలిసి కలెక్టర్ కనిగిరి గుట్టల సందర్శన

### విద్యార్థులు మొక్కల పెంపకం పై ఆసక్తి కలిగి ఉండాలి : కలెక్టర్ జితేష్ వి పాటిల్

**చంద్రుగొండ, డిసెంబర్ 22 (జనంసాక్షి):**
విద్యార్థులు మొక్కల పెంపకంపై దృష్టి సారించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలియజేశారు. సోమవారం చంద్రుగొండ మండల పరిధిలోని బెండలపాడు కనిగిరి గుట్టలకు విద్యార్థులతో కలిసి సందర్శించారు. విద్యార్థులకు పలు మొక్కలను పరిచయం చేసి వాటి యొక్క ఉపయోగాలను విశిష్టతను తెలియజేశారు. భవిష్యత్తు తరాలకు నేటి విద్యార్థులు ఆదర్శంగా ఉంటూ మొక్కల పెంపకాన్ని వాటి యొక్క ఉపయోగాలను తెలియజేసి ప్రతి ఒక్కరిని కార్యోన్ముఖులను చేసి అడుగులు కాపాడుకోవడానికి కృషి చేసే విధంగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిపి సెక్రెటరీ రోహిత్, బొర్రా సురేష్ , ఫజల్ బక్ష్ స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు



**రామన్నపేట, డిసెంబర్ 22 (జనంసాక్షి):** రామన్నపేట మండల కేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవం, గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల గణిత సూత్రాలు, నమూనాలు, ప్రాజెక్టుల రూపంలో తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. వివిధ గణిత ప్రదర్శనల ద్వారా వారు గణితంపై తమ ఆసక్తి, నైపుణ్యం, ఆవిష్కరణాత్మకతను చూపించారు. ముందుగా గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ గణితం మన రోజువారీ జీవితంలో విడదీయరాని భాగం. గణితం లేకుండా ఏ పనీ పూర్తి చేయడం సాధ్యం కాదు. కాబట్టి విద్యార్థులు గణితం పట్ల భయాన్ని తొలగించి ఆసక్తితో నేర్చుకోవాలి. గణిత పాఠాలు సృజనాత్మకతను, తార్కిక ఆలోచనను పెంచుతాయి అని, గణిత ఉపాధ్యాయులు విద్యార్థులతో సాన్నిహిత్యంగా ఉండి, గణితంపై ఆసక్తిని పెంచే విధంగా పాఠ్య బోధన చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అస్మ, మల్లేష్,నాగరాజు, సుధారాణి, సునీత, విద్యాసాగర్, ముత్యాలు, రాజేశ్వరి, ధనలక్ష్మి, సునీత అనిత,మమత, గాయత్రి, ఎస్ మమత,నాగరాణి,సరిత,ఉమ,మాధవి, అస్మతునీస, సింధు, సాయి, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**రామన్నపేట, డిసెంబర్ 22 (జనంసాక్షి):** రామన్నపేట పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. హరిహర పుత్రుడు మణికంఠుని మండల దీక్షను అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు శబరిమల క్షేత్ర దర్శనానికి సోమవారం బయలుదేరి వెళ్లారు. గురుస్వామి సాల్వేరు లింగంస్వామి ఆధ్వర్యంలో ఈ యాత్ర ప్రారంభమైంది. స్వాములు పురోహితుల శశిధర స్వామి,అంజన్ కుమార్, లక్ష్మణస్వామి తదితర స్వాములతో యాత్ర మొదలైంది .

## నూతన సర్పంచులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పాలన సాగించాలి

**మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి**

**హుజూర్ నగర్, డిసెంబర్ 22 (జనంసాక్షి):** నియోజకవర్గంలో నూతన సర్పంచులుగా ఎన్నికైనవారు తమపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా వారి ఆశలను ఆకాంక్షలను నెరవేర్చేలా పనిచేస్తూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించే దిశగా పరిపాలన కొనసాగించాలని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల శ్రీనివాసపురం, సీతారాంపురం, లక్కవరం, కల్మలచెరువు, నల్లబండగూడెం గ్రామాలకు నూతన సర్పంచ్ లుగా ఎన్నికైన కట్టా శ్రీనివాసరావు, అద్దంకి సైదీశ్వరరావు, గౌవిని లింగస్వామి, బచ్చలకూరి శ్రీనివాస్, తోడేటి గోపి ల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, హుజూర్ నగర్ బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ తో కలసి ముఖ్య అతిథులుగా హాజరై నూతన సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిని శాలువతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నారై యలమంచిలి శ్రీనివాస్ చౌదరి, కట్టా హరీష్ లు శ్రీనివాసపురం గ్రామ సమగ్ర అభివృద్ధికి పాటుపడుతూ పేద ప్రజలకు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. నూతన సర్పంచులు నిరంతరం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన వివిధ గ్రామాల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్ ఎన్నికలలో అభ్యర్థుల విజయానికి కృషి చేసిన బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులను, పార్టీ నాయకులను, కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలా రమణారెడ్డి, మాజీ సర్పంచ్లు యరసాని రామనరసమ్మ, పత్తిపాటి రమ్య నాగరాజు, చెడుపంగు సౌజన్య నరేష్, ఉప సర్పంచ్ వీరాంజనేయులు, కాచవరపు వెంగళరావు, బిఆర్ఎస్ నాయకులు కట్ట సతీష్, సాముల మట్టారెడ్డి, పాపారావు, మట్టయ్య, నరసింహారావు, నాగేశ్వరరావు, జయమ్మ, వసంత, గోపి, జింకల శ్రీనివాస్, జి శ్రీనివాస్, కిరణ్, సైదయ్య, గోవర్ధన్, శేఖర్, వార్డు సభ్యులు గోపాల్ రావు, ఉపేందర్, సంజీవ గాంధీ, నాగమణి, రేణుక, ఉష , సునీత, నరసయ్య, భాస్కర్, నరసింహారావు, గోపి, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.





కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో నూతన సర్పంచుగా ఆదిరాల సుమలత రమేష్ కుమార్, ఉప సర్పంచుగా బచ్చునబోయిన శ్రీనివాస్ యాదవ్, పదిమంది వార్డు సభ్యులను గ్రామ ప్రత్యేక అధికారి మల్యాద్రి, పంచాయతీ సెక్రటరీ కిరణ్ నూతన పాలకవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకవర్గం గ్రామపంచాయతీ కార్యాలయంలో కొలువు దీరింది. గుమ్మడవల్లి గ్రామ నూతన పాలకవర్గానికి స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచులు బోడ యాదయ్య, ఆదిరాల రాము, మాజీ ఉపసర్పంచ్ ముక్కమల్ల రాజలింగం, పంగ యాదయ్య, వర్కాల సత్యనారాయణ, బొడ్డుపల్లి కళమ్మ శ్రీశైలం, యువజన సంఘం ముఖ్య సభ్యులు శంకర్, ఫయాజ్, నాగరాజు, నరసింహ, బొడ్డుపల్లి లాలయ్య, ఆదిరాల రమేష్, కొండమిది ధనుంజయ, పంగ బలరాం, షేక్ బడే చాంద్ పాషా, మహబూబ్, లాల్ మొహమ్మద్, గ్రామ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.

## ప్రజలకు అందుబాటులో ఉండి పాలన సాగించాలి

**మాజీ జెడ్పిటిసి : కొప్పుల సైదిరెడ్డి**



**హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 22 (జనంసాక్షి):** నియోజకవర్గంలో నూతన సర్పంచులుగా ఎన్నికైనవారు తమపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆశలను ఆకాంక్షలను నెరవేర్చేలా పనిచేస్తూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించే దిశగా పరిపాలన కొనసాగించాలని బిఆర్‌యస్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల శ్రీనివాసపురం, సీతారాంపురం, లక్కవరం, కల్మలచెరువు, నల్లబండగూడెం, గ్రామాలకు నూతన సర్పంచ్ లుగా ఎన్నికైన కట్టా శ్రీనివాసరావు అద్దంకి సైదేశ్వరరావు, గౌవిని లింగస్వామి, బచ్చలకూరి శ్రీనివాస్, తోడేటి గోపి, ల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు హుజూర్ నగర్ బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ తో కలసి ముఖ్య అతిథులుగా హాజరై నూతన సర్పంచులుగా వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నారై యలమంచిలి శ్రీనివాస్ చౌదరి, కట్టా హరీష్, లు శ్రీనివాసపురం గ్రామ సమగ్ర అభివృద్ధికి పాటుపడుతూ పేద ప్రజలకు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తి దాయకమన్నారు. నూతన సర్పంచులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్ధవంతంగా పనిచేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన వివిధ గ్రామాల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్ ఎన్నికలలో అభ్యర్థుల విజయానికి కృషి చేసిన బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులను పార్టీ నాయకులను కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలా రమణారెడ్డి మాజీ సర్పంచ్లు యరసాని రామనరసమ్మ, పత్తిపాటి రమ్య నాగరాజు, చెడుపంగు సౌజన్య, నరేష్, ఉప సర్పంచ్ వీరాంజనేయులు, కాచవరపు వెంగళరావు, బిఆర్ఎస్ నాయకులు కట్టా సతీష్ కుమార్, సాముల మట్టారెడ్డి, శాఖమూరి పాపారావు, మట్టయ్య, నరసింహారావు, నాగేశ్వరరావు, జయమ్మ, వసంత, గోపి, జింకల శ్రీనివాస్, గుండెబోయిన శ్రీనివాస్, కిరణ్, సైదయ్య, గోవర్ధన్, శేఖర్, వార్డు సభ్యులు తురక గోపాల్ రావు, కొల్లూరి ఉపేందర్, రచ్చ సంజీవ గాంధీ, నాగమణి, జింకల రేణుక, వల్లపుదాసు ఉషారాణి, సునీత, నరసయ్య, భాస్కర్, నరసింహారావు, గోపి, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి మండలంలో కొలువుదీరిన నూతన పాలకవర్గం

## గ్రామ ప్రత్యేక అధికారులు పంచాయతీ సెక్రటరీలతో ప్రమాణ స్వీకారం




**కొండమల్లేపల్లి, డిసెంబర్ 22 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనకు తెరపడింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త పాలకవర్గాలు సోమవారం గ్రామ పంచాయతీలలో నూతనంగా కొలువుదీరాయి. రాష్ట్రంలో 22 నెలల సుదీర్ఘ ప్రత్యేక అధికారుల పాలన నేటితో పూర్తయింది. కొండమల్లేపల్లి మండలంలో 27 గ్రామ పంచాయతీల సర్పంచుల ప్రమాణ స్వీకారాలతో గ్రామ సచివాలయాలు సందడిగా మారాయి. మండలంలోని కొండమల్లేపల్లి గ్రామ సర్పంచుగా పసునూరి యుగేందర్ రెడ్డి, దేవరోనితండ సర్పంచుగా ఇస్లావత్ సరిత, గుమ్మడవల్లి సర్పంచుగా ఆదిరాల సుమలత, గౌరికుంట తండ సర్పంచుగా రమావత్ దీప్లాల్, జానిగాని తండ సర్పంచుగా రమావత్ అలివేలు, కొత్తబావి సర్పంచుగా జబ్బు జంగమ్మ, కేశ్య తండ సర్పంచుగా రమావత్ రాజు, గుర్రపు తండ సర్పంచుగా రమావత్ సేవా నాయక్, దంజీలాల్ తండ సర్పంచుగా రమావత్ రాము, గన్యానాయక్ తండ సర్పంచుగా రమావత్ గోజీ, చెన్నారం సర్పంచుగా రమావత్ తులసీరామ్, కొలుముంతల పహాడ్ సర్పంచుగా రమావత్ సరస్వతి, చింతచెట్టు తండ సర్పంచుగా నేనావత్ రమేష్, ధోనియాల సర్పంచుగా ఇరిగి రామకృష్ణ, చింతకుంట్ల సర్పంచుగా కావటి వెంకటేష్, కొర్రతండ సర్పంచుగా కొర్ర బుజ్జి, గుడితండ సర్పంచుగా నేనావత్ కృష్ణ, పెండ్లిపాకల సర్పంచుగా బోయిని శేఖర్, చెన్నంనేనిపల్లి సర్పంచుగా కత్తుల శ్రీపతి, వర్ధమానుగూడెం సర్పంచుగా మూడవత్ ప్రణీత, రమావత్ తండ సర్పంచుగా రమావత్ మోతిలాల్, వద్యతండ సర్పంచుగా నేనావత్ లక్ష్మి, చిన్న అడిశర్లపల్లి సర్పంచుగా పందుల వెంకటయ్య, ఫకీర్ పురం సర్పంచుగా జువ్వ నాగమణి, గాజీ నగర్ సర్పంచుగా పార్వతమ్మ, రాముని గుంట్ల తండ సర్పంచుగా రమావత్ సంగీత, అంగోతు తండ సర్పంచుగా అంగోతు సుగుణ ఆయా గ్రామాలలో సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ ల్లో ప్రత్యేక అధికారుల పాలన నుంచి నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు. సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం కొనసాగింది. కొండమల్లేపల్లి గ్రామంలో ఎంపిఓ సుధీర్ కుమార్ నూతన పాలకవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచుల ప్రమాణ స్వీకారానికి డివిల్పిఓ శంకర్ నాయక్, తహసిల్దార్ నరేందర్, ఎంపిడిఓ స్వర్ణలత, ఎంపిఓ సుధీర్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంత్, ఆర్ఐ శ్రీనివాస్, కొండమల్లేపల్లి పంచాయతీ సెక్రటరీ డాకునాయక్, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, గ్రామాల ప్రత్యేక అధికారులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.



## 50 ఏళ్ల తర్వాత గుడిబండలో ఎస్టి వార్డు మెంబర్ ప్రమాణ స్వీకారం

**కోదాడ టౌన్ డిసెంబర్ 22 (జనంసాక్షి );** కోదాడ మండలం గుడిబండ గ్రామంలో గతంలో అన్ని కులాలకు ప్రాధాన్యత ఉన్న ఎస్టీ కులానికి ప్రాధాన్యత లేకపోయేది.కానీ ప్రస్తుతం 12వ వార్డు జనరల్ రిజర్వేషన్ రావడంతో అదే వార్డుకు చెందిన భూక్య సక్రు పోటీచేసి భారీ విజయాన్ని దక్కించుకున్నారు.ఈ క్రమంలోనే సోమవారం వార్డు మెంబర్గా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా సక్రుకు వార్డు సభ్యులతో పాటు కుల సంఘం నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. వార్డ్ అభివృద్ధితోపాటు గ్రామ అభివృద్ధిలో తప్పనిసరిగా సహకారం అందిస్తానన్నారు.

## కొలువైన నూతన పాలకవర్గం జీ.భీమనపల్లి గ్రామం

**పి.ఏ.పల్లి/గుడిపల్లి,డిసెంబర్ 22(జనంసాక్షి)** గుడిపల్లి మండలం జీ.భీమనపల్లి గ్రామ పంచాయతీలో నూతన పాలక వర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.కసిరెడ్డి శ్రావణి శ్రీనివాస్ రెడ్డి అనే నేను భీమనపల్లి గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం,విధేయత చూపుతానని భారత దేశ సార్వభౌమాధికారాన్ని సమగ్రతను కాపాడుతానని నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధతో అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని,పవిత్ర హృదయంతో ప్రార్థన చేస్తున్నాను.భీమనపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ అయిన నేను గ్రామసభ నియమాలకు కట్టుబడి ఉంటానని, వాటిని అనుసరిస్తారని సభా మర్యాదలు పాటిస్తానని, భయము గాని,పక్షపాతము గాని,రాగద్వేషాలు లేకుండా రాజ్యాంగ శాసనాలను అనుసరించి గ్రామ ప్రజలందరికీ సమాన న్యాయము చేకూరుస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేయుచున్నాను అని తెలిపారు.

## క్రిష్ణవేణిలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం




**రామన్నపేట, డిసెంబరు 22 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలతో వివిధ రకాల గణిత ప్రయోగాలను రూపొందించి అందరిని విశేషంగా ఆకట్టుకున్నారు. తమ మేధస్సు కు తగ్గట్టుగా వివిధ గణిత పరిశోధనల నమూనాలు రూపకల్పన చేసి పాఠశాలలో ప్రదర్శనలు చేసి ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి, గణిత ఉపాధ్యాయులు కె. లావణ్య, విజయలక్ష్మి, మాధవి, శైలజ, రషీద్ , అలీం ,మల్లేష్, పూనం దాస్, ఉమారాణి, వినోద, కరుణ ,శ్రావణి, శ్వేత, మమత, సంధ్య , ఫారియా , టి. లావణ్య, ఎస్. ఉమారాణి, అనూష, కవిత తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 24న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 24న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట యూనిట్ అధ్యక్ష , కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ కంటి హాస్పిటల్ సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అనంతారం గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ ఐకాన్ ఇల్యాస్ మొహమ్మద్





**భువనగిరి రూరల్, డిసెంబర్ 22 (జనంసాక్షి)** భువనగిరి మండలం అనంతారం, గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొని నూతన సర్పంచ్ గా ఎన్నికైన పల్లెపాటి నాగరాణి కి మరియు ఉప సర్పంచ్ వద్దెబోయిన వెంకటేశం కి అదే విధంగా వార్డ్ మెంబర్లకు బొకే అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ ఐకాన్, కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా యువ నాయకులు ఇల్యాస్ మొహమ్మద్..ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఫఖీర్ కొండల్ రెడ్డి ,విఠల్, వెంకటేష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

# బోయపల్లి సురేందర్ అకాలమరణం ఊహించనిది

## కుమారుడి ప్రమాణస్వీకారం రోజే తండ్రి మృతి చెందడం తీవ్రగ్భ్రాంతికి గురి చేసింది

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చండూరు డిసెంబర్ 22 (జనంసాక్షి):** చండూరు మండలం తుమ్మలపల్లి మాజీ గ్రామ సర్పంచ్ బోయపల్లి సురేందర్ అకాల మరణం ఊహించనిదని, ఆయన కుమారుడు బోయపల్లి రాజేష్ తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసే రోజే తన తండ్రి బోయపల్లి సురేందర్ మరణించాడన్న వార్త తీవ్రగ్భ్రాంతికి గురి చేసిందని మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి బోయపల్లి రాజేష్ తండ్రి సురేందర్ మరణించారన్న వార్త తెలిసిన వెంటనే చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న సురేందర్ కుమారుడు బోయపల్లి రమేష్ ను, ఇటీవల జరిగిన పంచాయతి ఎన్నికల్లో తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన బోయపల్లి రాజేష్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అకాల మరణానికి చింతిస్తూ మాజీ సర్పంచ్ గా పనిచేసిన బోయపల్లి సురేందర్ కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సురేందర్ మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కల్లూరు మండలంలో కోలాహలంగా నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవం

### బాధ్యతలు చేపట్టిన పంచాయతీల పాలకవర్గం

**కల్లూరు డిసెంబర్ 22(జనంసాక్షి)..**

ఈనెల 17వ తేదీన జరిగిన మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో కల్లూరు మండలం లో గెలుపొందిన నూతన సర్పంచులు ,పాలకవర్గం సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం అధికారుల ఆధ్వర్యంలో ఆయా గ్రామ పంచాయతీల్లో సోమవారం కోలాహలంగా జరిగింది.

మండలంలోని 23 పంచాయతీల సర్పంచులు ,పాలకవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం అనంతరం అధికారుల ఆధ్వర్యంలో సర్పంచి సీట్లో కూర్చొనిపదవి బాధ్యతలు చేపట్టారు.

సర్పంచుల ప్రమాణస్వీకారం సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన నాయకులు గ్రామాల్లో ప్రదర్శన నిర్వహించారు. కార్యకర్తలు నాయకులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్లను, పాలకవర్గ సభ్యులను పలు రాజకీయ పార్టీల నాయకులు ,పలువురు పుర ప్రముఖులు, మిత్రులు శ్రేయోభిలాషులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పదవీ ప్రమాణస్వీకారం చేసిన సర్పంచుల వివరాలు ఇలా ఉన్నాయి.

పోచారం పంచాయతీ సర్పంచ్ గా కట్టా ధనమ్మ, బిఆర్ఎస్

.తాళ్లూరు వెంకటాపురం సర్పంచ్ గా నాయుడు వెంకట కృష్ణ, బిఆర్ఎస్

తెలగవరం సర్పంచ్ గా యల్లమందల విజయలక్ష్మి. స్వతంత్ర (కాంగ్రెస్)

మర్లపాడు సర్పంచ్ గా రాచబంటి చిన్న కృష్ణయ్య, బిఆర్ఎస్

వెన్నవల్లి సర్పంచ్ గా.ఖమ్మంపాటి లక్ష్మి బిఆర్ఎస్

పెద్ద కోరుకొండి సర్పంచ్ గా.దేవరపు నాగమణి స్వతంత్ర ( కాంగ్రెస్)

లింగాల సర్పంచ్ గా వేము కృష్ణ బిఆర్ఎస్

ఎర్ర బోయినపల్లి సర్పంచ్ గాపోట్రు శ్రీనివాసరావు బిఆర్ఎస్

,రఘునాథ గూడెం సర్పంచ్ గాకుక్కా సుధారాణి కాంగ్రెస్

చంద్రు పట్ల సర్పంచ్ గాకాటమనేని విజయలక్ష్మి బిఆర్ఎస్

,కొర్లగూడెం సర్పంచ్ మోదుగు నాగజ్యోతి స్వతంత్ర ( కాంగ్రెస్)

పేరువంచ సర్పంచ్ గా కీసర నిర్మల మోహన్ రెడ్డి స్వతంత్ర (కాంగ్రెస్)

ముగ్గు వెంకటాపురం సర్పంచ్ గా వడ్లమూడి బేబీ స్వరాజ్య లక్ష్మి బిఆర్ఎస్

నారాయణపురం సర్పంచ్ గా గొల్లమందల వెంకటేశ్వర్లు ఏకగ్రీవం (కాంగ్రెస్)బత్తులపల్లి సర్పంచ్ గుగులోతు ఉమారాణి ఏకగ్రీవం.

(కాంగ్రెస్)గోకవరం సర్పంచ్ గా గుగులోతు శ్రీనివాసరావు బిఆర్ఎస్

లక్ష్మీపురం సర్పంచిగా భూక్య రవీంద్రబాబు కాంగ్రెస్

పాయపూరు సర్పంచ్ గా కోలేటి శ్రీనివాసరావు బిఆర్ఎస్

.ముచ్చవరం సర్పంచ్ గా శీలం కోటేశ్వరి కాంగ్రెస్

ఓబులరావు బంజర సర్పంచ్ మాలోత్ అనురాధ, కాంగ్రెస్



యజ్ఞ నారాయణ పురం సర్పంచ్ గా కంచ పోగు సుజాత (టిడిపి బిఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థి)

చిన్న కోరుకొండి సర్పంచ్గా బూదాటి గీతా నారపరెడ్డి కాంగ్రెస్

చెన్నూరు సర్పంచ్ గా జీనుగు శ్రీనివాసరావు బిఆర్ఎస్. తదితరులు పంచాయతీల నూతన సర్పంచ్ లుగా పదవి బాధ్యతలు చేపట్టారు.

నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తలపించే విధంగా పంచాయతీల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామంటూ తెలిపారు. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పలువురు అధికారులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్, నూతన పాలక వర్గం స్పెషల్ ఆఫీసర్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం

**భువనగిరి రూరల్,డిసెంబర్ 22(జనంసాక్షి)**

భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా జక్క రాఘవేందర్ రెడ్డి మరియు ఉపసర్పంచ్ కాసాని శేఖర్, వార్డు నెంబరు సభ్యులు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరి పద్మారెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చుక్క పద్మయ్య,షేర్ ఖాన్, నాగరాజు, బోడపట్ల కృష్ణా రెడ్డి, సాబాన్ కార్ వెంకటేష్, రాంకిషన్, బొక్క రామ కృష్ణా రెడ్డి,మాజీ సభ్యులు చుక్క శ్రవణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ సర్పంచ్, నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం



**భువనగిరి రూరల్, డిసెంబర్ 22(జనంసాక్షి)**

భువనగిరి మండలం స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీఓ సి.హెచ్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజ్పూర్ గ్రామ సర్పంచ్ గా శ్రీ ర్యాకల సంతోష శ్రీనివాస్ మరియు ఉపసర్పంచ్, వార్డు నెంబరు సభ్యులు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన కొత్త సర్పంచ్ లు

**కనగల్, డిసెంబర్ 22 (జనంసాక్షి)**

గ్రామ పంచాయతీలకు ఎన్నికైన కొత్త సర్పంచులు సోమవారం వారి వారి గ్రామపంచాయతీల లో కొలువుదీరారు. వారితోపాటు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు చేపట్టగా వారిచే గ్రామ ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు మాట్లాడుతూ ప్రజలు మాపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు వారికి రుణపడి ఉండటమే కాకుండా పార్టీలకతీతంగా గ్రామ సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు ,మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, బంధువులు, పాల్గొని శాలువలతో సన్మానించి బొకేలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, డిప్యూటీ తహసిల్దార్ ఎన్ పార్వతమ్మ, పంచాయతీ రజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఏఈలు ప్రియాంక, గౌతమి, రామకృష్ణ, డిప్యూటీ ఈ ఈ జితేందర్, ఏవో అమరేందర్ గౌడ్, ఎంఈఓ పద్మ, విద్యాశాఖ ఉపాధ్యాయులు ఆయా గ్రామ పంచయతీలలో అధికారికంగా పాల్గొని నూతన పాలకమండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.



## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చింతలపాలెం(జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా హైస్కూల్ దగ్గర వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో దొండపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి బలపరిచిన ఒకటవ వార్డు పంట రామలింగారెడ్డి మరియు 10వ వార్డు అభ్యర్థిని గోపిరెడ్డి శ్రీలక్ష్మి దానపురెడ్డి అద్భుతమైన విజయాన్ని సాధించారు ఈ విజయానికి కారకులైన వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి ఇంకా మెరుగైన స్థానాలను గెలుచుకునే దిశగా కృషి చేస్తామని తెలిపారు,ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులు నాయకులు జగ్గయ్యపేట వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు ని కలిశారు ఆయన వాళ్లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,అభిమానులు, యువకులు,మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాల ప్రమాణ శ్రీకార మహోత్సవం

**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 22 (జనంసాక్షి):**

మండల పరిధిలోని11గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు వారిచే ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు శ్రీనివాసపురం కట్టా శ్రీనివాసరావు, అమరవరం కర్నాటి శిరిష వీరనాగిరెడ్డి, వేపల సింగారం చక్కెర సైదమ్మ వీరారెడ్డి, లక్కవరం గౌవిని లింగస్వామి, అంజలీపురం గోలి శ్రీనివాస్, లింగగిరి మేడి సునీత రమణ, సీతారాంపురం అద్దంకి సైదేశ్వరరావు,గోపాలపురం నందిగ్రామ శ్రీను, బూరుగడ్డ యరగాని రాధా నాగరాజు, మగ్రిగూడెం షేక్ నజియా బాషా, కరక్కాయలగూడెం మచ్చా వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమంత్ రెడ్డి, సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ లావణ్య, పంచాయతీ కార్యదర్శులు, శ్రీనివాసపురం కుక్కడపు శ్రీకాంత్, అమరవరం చంటి, లింగగిరి సోనేర్, సీతారాంపురం సుస్మిత,లక్కవరం షేక్ మౌలానా, వేపల సింగారం వాంకుడోతు ప్రవీణ్,అంజలిపురం చిన్న సైదులు,గోపాలపురం ఇందిర,బూరుగడ్డ పోరెళ్ల పద్మ,మగ్రిగూడెం రేణుక,కరక్కాయలగూడెం గిరిజాకుమారి, ప్రత్యేక అధికారులు, నాయకులు కొప్పుల సైదిరెడ్డి,యలమంచిలి శ్రీనివాస చౌదరి, కట్టా సతీష్ కుమార్, హరీష్ కట్టా,బాసా రామారావు, యంగళరెడ్డి సంజీవరెడ్డి,గుంజా రామకృష్ణ, గుండెబోయిన శ్రీనివాసు, జింకలశ్రీనివాస్, బెందువెంకటేశ్వర్లు, కుక్కడపు వెంకటేశ్వర్లు,పోతబత్తిని క్రాంతి, ముక్కా బిక్షం,ముక్కా సైదులు,దుబాసు వీరస్వామి ఆయా పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చక్రవర్తి సుపరిచితుడే? జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉద్యమించండి

**సీపీఐ జాతీయ నేత పువ్వాడ నాగేశ్వరరావు**

**జర్నలిస్టు పురోగతివాద ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు అవసరం**

**టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్?2843) జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి**



**ఖమ్మం, డిసెంబర్ 22, (జనం సాక్షి) :** జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఉద్యమాత్మకంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, ఈ పోరాటంలో భవిష్యత్తులో తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని సీపీఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్? 2843) జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణలు తమ నాయకులతో పువ్వాడ నాగేశ్వర రావును వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ నేత పువ్వాడ నాగేశ్వరరావు కొత్తగా ఎన్నిక కాబడ్డ ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ (హెచ్ - 2843) జిల్లా నాయకత్వానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు పురోగతివాద ఉద్యమాలు అత్యంత కీలకమని, సంఘటిత పోరాటాల ద్వారానే శాశ్వత పరిష్కారాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. వృత్తిలో భద్రత, అక్రెడిటేషన్, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలు వంటి అంశాలను నిర్లక్ష్యం చేయరాదని, వీటిపై నిరంతరంగా ఉద్యమాలు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా బలంగా ఉంటేనే సమాజం సజావుగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ పురోగతివాద దిశలో కార్యాచరణ రూపొందించి, అక్రెడిటేషన్, సంక్షేమ పథకాలు, వృత్తి భద్రత, ఇళ్ల స్థలాలు వంటి అంశాలపై క్రమబద్ధమైన ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. 'చక్రవర్తి సుపరిచితుడే' అంటూ పువ్వాడ నాగేశ్వరరావు వ్యక్తం చేసిన ఆత్మీయత తమకు మరింత ఉత్సాహం, ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తికి పూర్తి భరోసా ఇస్తూ, జర్నలిస్టుల హక్కుల పోరాటంలో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని పునరుద్ఘాటించారు. అవసరమైన ప్రతి వేదికపై జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తానని, భావజాల భేదాలు పక్కనపెట్టి జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటానికి సీపీఐ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ మర్యాదపూర్వక భేటీ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్? 2843) జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, కార్యవర్గ సభ్యులు అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందరబోయిన నాగకృష్ణ, సుదగాని కరుణాకర్, పొదిలాపు సంతోష్, ఎలుగోటి వెంకట్, గంటేల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మల్లెల శిల్పా, నాయిని స్వాతి, వంగ పుంగమ గౌడ్, చిన్నంశెట్టి రాంబాబు, మామిడాల వీరబాబు, షేక్ సోందుమియా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ భేటీ జర్నలిస్టు ఉద్యమాలకు కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా, ఉద్యమాత్మకంగా ముందుకు సాగుతామని టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) నేతలు స్పష్టం చేశారు.

# కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గం

## ప్రమాణ స్వీకారోత్సవం - బాధ్యతల స్వీకరణ

**టేకులపల్లి, డిసెంబర్ 22(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన స్థానిక ఎన్నిక్ లలో గ్రామ పంచాయతీలలో ప్రజలు ఎన్నుకున్న పాలకవర్గానికి సోమవారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం చేసి, పాలకవర్గాలు బాధ్యతలు స్వీకరించారు. టేకులపల్లి మండలంలో 36 గ్రామపంచాయతీలలో ఘనంగా ఈ ప్రమాణ స్వీకారోత్సవ బాధ్యతలు అధికారికంగా సర్పం చులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులకు ప్రమాణం చేయించారు. గెలిచిన ఆయా పార్టీల సర్పంచుల పాలకవర్గానికి సన్మానాలు, శుభాకాంక్షలు తెలుపుతూ పలు గ్రామపంచాయ తీలలో ఆనందోత్సవాలతో ఘనంగా ర్యాలీలు నిర్వహించారు. మండలంలోని 36 గ్రామ పంచాయ తీలలో 22 గ్రామపంచాయతీల సర్పం చులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించగా, 9 మంది అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచులు విజయం సాధించారు. మరో ఐదుగురు సర్పంచులుగా ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు. నూతనంగా గ్రామపంచాయతీల సర్పంచుల పాలకవర్గం బాధ్యతలు చేపట్టి కొలువుదీరిన వారందరికీ ఆయా పార్టీల ప్రముఖులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ, పిఎసిఎస్ బేతంపూడి మాజీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు, ఇటీవల నూతనంగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన భూక్య దళిసింగ్ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య దేవా నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్ లు శు భాకాంక్షలు తెలిపి సత్కరించారు.









# బత్తులపల్లి పంచాయతీ అభివృద్ధికి ప్రజలందరి సహకారంతో కృషి చేస్తా

## సర్పంచ్ గూగులోతు ఉమారాణి

**కల్లూరు డిసెంబర్ 22 (జనంసాక్షి):** బత్తులపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి పాలకవర్గంతో కలసి అధికారులు ప్రజాప్రతినిధుల సూచనలతో గ్రామ ప్రజలందరికీ సహకారంతో తన వంతు కృషి చేస్తానని ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ ఉమారాణి స్పష్టం చేశారు.

నూతన సర్పంచ్, పాలకవర్గము సభ్యుల ప్రమాణస్వీకారమహోత్సవం మండల ఎంపీ ఓ , ప్రమాణ స్వీకారోత్సవంస్పెషల్ ఆఫీసర్ పరిమి రాజారావు, ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. . ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోతు ఉమారాణి మాట్లాడుతూ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పుర ప్రముఖులు , రాజకీయ నాయకులు అందరూ ఐక్యంగా సమన్వయంగా వ్యవహరించి తొలిసారిగా తనను ఏకగ్రీవంగా సర్పంచ్గా, పలువురిని వార్డు సభ్యులుగా ఎన్నుకోవటం జరిగిందన్నారు. ప్రజలందరి మనోభావాలను గౌరవిస్తూ అధికారుల సూచనలతో, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జిల్లా మంత్రుల సహకారంతో రాజకీయాలకతీతంగా ప్రజలందరితో సమన్వయంగా వ్యవహరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తానన్నారు. 30 సంవత్సరాల రాజకీయ చరిత్రలో తొలిసారిగా బత్తులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా తనకు అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ గ్రామ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు., ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గుగులోతు ఉమారాణి నాగరాజు దంపతులను, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్ రెడ్డి, దంపతులను, పదిమంది వార్డు సభ్యులను , ఎంపీ ఓ రాజారావును పలువురు పుర ప్రముఖులు, పార్టీ నాయకులు అభిమానులు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోట రాజేశ్వరి, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాసరెడ్డి. గూగులోతు నాగరాజు,పలువురు పుర ప్రముఖులు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ, వివిధ పార్టీల నాయకులు శీలం కృష్ణారెడ్డి తల్లపురెడ్డి పుల్లారెడ్డి, శీలం సత్యనారాయణ రెడ్డి, జంగా పిచ్చి రెడ్డి పొదిలి వెంకటేశ్వర్లు లక్కిరెడ్డి ఏసురెడ్డి, కత్తి కృష్ణారెడ్డి కత్తి మాధవరెడ్డి కొర్ర నరసింహ, తలపు రెడ్డి అనిమిరెడ్డి, బొల్లె పోగు పెద్ద రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కాలసాని వెంకటేశ్వరరావు,శ్రీ లం బ్రహ్మారెడ్డి తదితరులతోపాటు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మరియు వైయస్సార్ సిపి బలపరిచిన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామపంచాయతీ కార్యాలయం లో వైయస్సార్సిపి మరియు బిఆర్ఎస్ బలపరిచిన వార్డ్ మెంబర్లుగా ఎంపీఓ భూపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేపించారు, ఒకటో వార్డు సభ్యుడిగా పంట రామలింగా రెడ్డి,అరవ వార్డ్ సభ్యురాలిగా సురుగుల విజయ రాణి,ఏడొవ వార్డ్ సభ్యురాలిగా తోట నాగమణి,ఎనిమిదవ వార్డ్ సభ్యుడీగా షేక్ చిన్న అల్లా బక్షు,తొమ్మిదోవ వార్డు సభ్యుడీగా దాసరి నాగశేఖర్,పదవ వార్డు సభ్యురాలు గోపిరెడ్డి శ్రీలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మధిర సత్యనారాయ ణ రెడ్డి,గ్రామ కార్యదర్శి సైదులు,గ్రామశాఖ అధ్యక్షుడు పోతంశెట్టి శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ అన్నపరెడ్డి పద్మ వెంకట రంగారెడ్డి మరియు నాయకులు యర్రపాటి సీతారామయ్య ,రామిశెట్టి కాంతారావు,రేలా వెంకటేశ్వర రెడ్డి,యర్రెడ్ల అంకిరెడ్డి,ధనేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ నన్నెపంగు సత్యం,తోట శేషు,పిల్లి లక్ష్మారెడ్డి, రంజన్,సోషల్ మీడియా కన్వీనర్ పృధ్వి మరియు నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు,మహిళా సోదరీ మణులు, తెలంగాణ అభిమానులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి బర్రె జహంగీర్

**భువనగిరి రూరల్, డిసెంబర్ 22(జనం సాక్షి)**

ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు గ్రామ వార్డు సభ్యులకు బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పిలుపునిచ్చారు. భువనగిరి మండలంలోని అనాజిపురం, రెడ్డి నాయక్ తండాలో నూతనంగా ఎన్నికై, ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన నూతన గ్రామ పాలక కమిటీల కార్యక్రమంలో ఆయన పాల్గొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీలే అత్యంత కీలకమైనవని, మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం కావడంలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో అమూల్యమని ఆయన అన్నారు. ఈసందర్భంగా రెడ్డి నాయక్ తండ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ భూక్య సునీత రమేష్ నాయక్ 18 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన తర్వాత పదవి బాధ్యతలు స్వీకరించడం పట్ల ఆయన అభినందించారు. ఇదే తరహాలో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో హీరేకార్ శ్రీనివాస్, మైలారం వెంకటేష్, ఎండి కరీం, భూక్య రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వీడియో తీస్తున్న విలేకరిపై దౌర్జన్యం, బెదిరింపులు

## ఆంధ్రప్రభ విలేకరిపై దాడి, లాక్కున్న సెల్ ఫోన్ : ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు

**టేకులపల్లి,డిసెంబర్ 22(జనంసాక్షి):**

సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ మద్యం,చీరలు,నగదు పంపిణీ చేస్తున్న ఘటనను వీడియో తీస్తున్న ఆంధ్రప్రభ విలేకరిపై దాడి చేసి, సెల్ ఫోన్ లాక్కున్న ఘటన టేకులపల్లి మండల కేంద్రంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేసి ఐదు రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టి.డబ్ల్యూ.జే.ఏ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఆంధ్రప్రభ విలేకరి బోడ సూర్య తెలిపిన వివరాల ప్రకారం? టేకులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఇస్లావత్ రెడ్యా నాయక్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను విస్మరిస్తూ ఓటర్లకు మద్యం, చీరలు, డబ్బు పంపిణీ చేస్తున్న సమయంలో వీడియో చిత్రీకరణ చేపట్టారు. ఈ క్రమంలో రెడ్యా నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన(విలేకరి)పై దాడి చేసి మొబైల్ ఫోన్ లాక్కొని, బూతులు తిడుతూ నీ ప్రాణాలు తీస్తా అంటూ బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ ఘటన సమయంలో విలేకరి వెంటనే 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం అందించడంతో పాటు,ఎన్నికల అథారిటీ అయిన ఎమ్మార్వోకు కూడా ఫోన్ ద్వారా వివరించారు. రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించడంతో వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే ఫిర్యాదు చేసి ఐదు రోజులు గడుస్తున్నా కేసు నమోదు గానీ, చర్యలు గానీ లేకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ కు స్వయంగా వెళ్లి ఎస్‌హెచ్‌ఓను కలిసినప్పటికీ పిలిపిస్తాం, మాట్లాడతాం అంటూ కాలక్షేపం చేస్తూ నిందితుడికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లోబడి పోలీస్ యంత్రాంగం పనిచేస్తోందన్న అనుమానాలు వ్యక్తంతున్నాయన్నారు. ఈ ఘటనపై పాత్రికేయ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. వృత్తి ధర్మంలో భాగంగా ప్రజలకు నిజాలను వెల్లడించే ప్రయత్నం చేసిన విలేకరిపై దాడి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పుగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు, విధుల్లో ఉన్న విలేకరిపై దాడి చేసినందుకు నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవా లని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**విలేకరులకు రక్షణ ఎక్కడ..?**

ఎటువంటి జీతభత్యాలు లేకుండా, మారుమూల ప్రాంతాల నుంచి సమాచారం సేకరిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న విలేకరులకు సరైన రక్షణ కల్పించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోందన్న ఆరోపణలు బలపడుతున్నాయి. ప్రతి గ్రామంలో పోలీసులు ముమ్మరంగా అవగాహన కల్పిస్తూ ప్రజలు ఎలాంటి భయాందోళన గురి కాకూడదని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోవాలని, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని వివరించిన పోలీసులు, విలేకరులపై దాడులు నిర్వహిస్తుంటే, రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వెనకాల ఆంతర్యం ఏమిటని, హాలో అనుమానాలకు తావిస్తున్నాయి. గట్టిగా ప్రశ్నిస్తే రిపోర్టర్ల పైనే రాజకీయ ముద్రలు వేసి కేసులను నమోదు చేస్తామనే బెదిరింపులు జరుగుతున్నాయి. నాలుగోవ స్తంభంగా గుర్తింపు పొందిన పాత్రికేయులపై దాడులు పరిపాటిగా మారితే, భవిష్యత్తులో ఉద్యమాల స్థాయికి చేరే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వాలు, న్యాయస్థానాలు విలేకరుల రక్షణకు చట్టాలు తీసుకొస్తున్నప్పటికీ, వాటి అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని, విలేకరుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని పాత్రికేయ సంఘాలు కోరుతున్నాయి.

# చింతకాని లో కొలువుదీరిన 'పంచాయతీ పాలక వర్గం

## పల్లెల్లో మొదలైన పంచాయతీ పాలన!

### ప్రమాణ స్వీకారం చేసిన కిలారు మనోహర్ బాబు,వార్డు సభ్యులు



**చింతకాని, డిసెంబర్ 22(జనం సాక్షి)**

చింతకాని మండలంలోని గ్రామ పంచాయతీల్లో నూతన పాలకవర్గాలు కొలువుదీరాయి. సోమవారం నాడు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో కిలారు మనోహర్ బాబు సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేశారు. మొదటగా పంచాయతీ కార్యాలయం లో చింతకాని మండల ఎంపీడీఓ అధికారి చుంచు శ్రీనివాసరావు సర్పంచ్ ఉప సర్పంచ్,వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మండల పరిధిలోని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులతో ఆయా పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాలతో పల్లెల్లో ఒక్కసారిగా రాజకీయ సందడి నెలకొనడమే కాకుండా, పండగ వాతావరణం కనిపిస్తోంది. అధికారిక లాంఛనంగా ప్రమాణ స్వీకారం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం,ప్రత్యేక అధికారులు నూతన ప్రజాప్రతినిధులతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటామని, ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తామని అభ్యర్థులు ప్రమాణం చేశారు. కిలారు మనోహర్ బాబు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నికల వరుకు మాత్రమే రాజకీయాలు ఉంటాయి అని తర్వాత గ్రామంలో సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం అన్ని విధాలా తన సహకారం ఉంటుందని గ్రామ అభివృద్ధి మాత్రమే లక్ష్యంగా పని చేస్తాను అని మరే ఇతర అవసరాలు తనకు అవసరం లేదని తెలిపారు రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సహకారం తో చింతకాని మండల కేంద్రంలో మరిన్ని నిధులు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు గ్రామంలో ఎవరికి ఏ సమస్య ఉన్నా వార్డు సభ్యుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం గెలిచిన అభ్యర్థులను వారి అనుచరులు, గ్రామస్తులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి సంబరాలు చేసుకున్నారు. ఈ పాలకవర్గాల ఏర్పాటు కేవలం ఒక పరిపాలనా ప్రక్రియ మాత్రమే కాదు, మండల రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎక్కువగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు గా ప్రజలు సర్పంచులను ఎన్నుకున్నారు. ఇప్పుడు కొలువుదీరిన పాలకవర్గాల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకున్న పార్టీలు,రాబోయే పరిషత్ ఎన్నికలపై కన్నేశాయి. ఈసారి పాలకవర్గాల్లో గతంలో కంటే ఎక్కువ మంది యువతీ యువకులు, విద్యావంతులు చోటు దక్కించుకోవడం విశేషం. ఇది గ్రామాల అభివృద్ధిలో కొత్త ఒరవడికి నాంది పలుకుతుందని భావిస్తున్నారు. గత కొంతకాలంగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయతీల్లో ఇప్పుడు ప్రజాప్రతినిధులు రావడంతో ప్రజల్లో ఆశలు పెరిగాయి. నిధుల సమీకరణ,పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీలు,సిసి రోడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించడమే కొత్త పాలకవర్గాల ముందున్న ప్రధాన సవాలు. సర్పంచులుగా గెలిచిన వారు ఇప్పుడు తమ ఉనికిని చాటుకోవడానికి సిద్ధమవుతుండగా, ఓడిపోయిన వర్గాలు ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ కొత్త పాలకవర్గాల పనితీరు రాబోయే పరిషత్ ఎన్నికలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా, రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం అని ప్రమాణ స్వీకారం అనంతరం పలువురు సర్పంచులు ధీమా వ్యక్తం చేశారు మండలంలోని గ్రామ పంచాయతీలు కొత్త కళను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో చింతకాని పంచాయితీ కార్యదర్శి రమేష్,ఉప సర్పంచ్ కోల ఉమా రాణి గ్రామ పెద్దలు కిలారు జగన్మోహనరావు,మాజీ సర్పంచ్ కిలారు సరోజిని, తదితరులు పాల్గొన్నారు.



# ''పల్లె ప్రగతే లక్ష్యం

## బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులు''

**దమ్మపేట డిసెంబర్ 22 (జనంసాక్షి):**



దమ్మపేట మండల వ్యాప్తంగా 31 పంచాయతీలలో అత్యధికంగా 24 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు విజయం సాధించగా, బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు నూతన సర్పంచులుగా ఎన్నికవ్వగా ప్రజాపంతా ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది. దమ్మపేట మండల వ్యాప్తంగా నూతన సర్పంచులు ఆయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శి సమక్షంలో సర్పంచులతోపాటు ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం నూతన సర్పంచులు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యంగా రోడ్లు,పారిశుద్ధ్య,నీళు సమస్యలపై దృష్టి సారించి నూతన పాలకవర్గం కలిసికట్టుగా పనిచేస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని నూతన సర్పంచులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో నూతన సర్పంచులకు, ఉప సర్పంచ్,వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు నూతన పాలకవర్గంపై పెట్టుకున్న అంచనాలను చేరుకుని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతారని కోరుకుంటున్నారు.

# భద్రాచలం లో అట్టహాసంగా సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



**భద్రాచలం డిసెంబర్ 22 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గ్రామ పంచాయతీలో ప్రజాస్వామ్య పండుగ కొత్త వెలుగులు నింపింది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన సర్పంచ్ మరియు వార్డు సభ్యులు నేడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత వైభవంగా, కోలాహలంగా సాగింది. సోమవారం శుభముహూర్తాన ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో నూతన సర్పంచ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వివిధ వార్డుల నుండి గెలుపొందిన వార్డు సభ్యులతో అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. "ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం" అని ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరయ్యారు. నూతన పాలకవర్గానికి ప్రజలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. బాణాసంచా కాల్పులు, డప్పు వాయిద్యాలతో భద్రాచలం వీధులన్నీ సందడిగా మారాయి. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్పంచ్ పూణేం కృష్ణ మాట్లాడుతూ.. భద్రాచలం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా:పారిశుద్ధ్యం పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, మంచినీరు: ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, వీధి దీపాలు: రాత్రి వేళల్లో భద్రత కోసం ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు, భక్తుల సౌకర్యాలు: పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని పాలకవర్గం ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కోలువు తీరినా కోత్త పాలక వర్గం

**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 22 ( జనంసాక్షి )**

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ లో నూతన సర్పంచ్ నాగభూషణం 12 మంది వార్డ్ సభ్యులతో కూడిన నూతన పాలకవర్గంతో మండల పంచాయతీ అదికారి షాభాన ప్రమణ స్వీకారం చేయించారు.సర్పంచ్ మట్లడుతు పంచాయతీ అభివృద్ధి కి సహకరిస్తానని హామీ ఇచ్చారు. సానిటైజేషన్ డ్రింకింగ్ వాటర్ పై తల్లి సంతకం చేశారు. కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు మరియు ఉప సర్పంచ్ వేముల నరేష్ మట్లడుతు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే అట్టి సమస్యను పరిష్కరిస్తాను అని అన్నారు ఈ కార్యక్రమం లో వేముల రమణ వేముల వెంకటేష్ రాజా బూరుగుపల్లి కృష్ణ అహ్మద్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో 'కొత్త' వెలుగులు

**కొలువుదీరిన నూతన ,పంచాయతీ పాలకవర్గాలు**

**ఉత్సాహంగా సాగిన 10 పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం**

**పల్లె ప్రగతే లక్ష్యమని నూతన ప్రతినిధుల ఉద్ఘాటన**

**మండలవ్యాప్తంగా మిన్నంటిన విజయోత్సవ సంబరాలు**

**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 22 (జనంసాక్షి )**

మండలంలోని పల్లె పాలనలో కొత్త అధ్యాయం మొదలైంది. గత కొద్ది రోజులుగా మూడు విడతలుగా జరిగిన ఎన్నికల ఉత్కంఠకు తెరదించుతూ, ప్రజల తీర్పుతో విజయం సాధించిన నూతన ప్రజాప్రతినిధులు సోమవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని మొత్తం 10 గ్రామ పంచాయతీలలో సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో అన్నపురెడ్డిపల్లి మండలంలోని పల్లె హృదయాలన్నీ నూతన నాయకత్వపు వెలుగులతో కళకళలాడాయి.

**సందడిగా గ్రామ పంచాయతీ కార్యాలయాలు**

సోమవారం ఉదయం నుండే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. కార్యాలయాలను మామిడి తోరణాలు, పూలమాలలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. గెలిచిన అభ్యర్థులు తమ అనుచరులు, కుటుంబ సభ్యులు మరియు భారీ సంఖ్యలో తరలివచ్చిన గ్రామస్తులతో కలిసి ర్యాలీగా కార్యాలయాలకు చేరుకున్నారు. డప్పు చప్పుళ్లు, బాణసంచా పేలుళ్లతో పల్లె పల్లెలో మారుమోగింది.

**ప్రమాణ స్వీకార ఘట్టం**

నిర్ణీత ముహూర్తానికి ఎన్నికల అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రారంభమైంది.
సర్పంచుల బాధ్యత: ఎన్నికల్లో గెలిచిన 10 మంది సర్పంచులు రాజ్యాంగబద్ధంగా, నిష్పక్షపాతంగా సేవలందిస్తామని ప్రమాణం చేశారు.

**వార్డు సభ్యుల ఆత్మీయత:**

వార్డుల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని వార్డు సభ్యులు ప్రమాణం చేశారు.

**ఉప సర్పంచుల ఎన్నిక:**

ప్రమాణ స్వీకారం అనంతరం వార్డు సభ్యుల మధ్య ఏకాభిప్రాయం లేదా ఓటింగ్ ద్వారా ఉప సర్పంచులను ఎన్నుకున్నారు. ఈ ప్రక్రియ అంతా అధికారుల పర్యవేక్షణలో శాంతియుతంగా ముగిసింది.

**అభివృద్ధి బాటలో పయనిస్తాం..: సర్పంచులు మాట్లాడుతూ..**

"ఎన్నికలు ముగిశాయి, ఇక రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే మా ఏకైక లక్ష్యం" అని ప్రకటించారు. గ్రామంలోని డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఎద్దడి, వీధి దీపాలు మరియు సి.సి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరేలా కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**పోలీసు బందోబస్తు.. : అధికారుల పర్యవేక్షణ**

ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్నపురెడ్డిపల్లి పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. మండల పరిషత్ అధికారులు (ఎంపీడీఓ), తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండి ప్రమాణ స్వీకార ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంతో అన్నపురెడ్డిపల్లి మండలంలోని 10 గ్రామ పంచాయితీల్లో రాబోయే ఐదేళ్ల పాలనకు బలమైన పునాది పడింది. కొత్త పాలకవర్గాలు గ్రామాలను ఏ విధంగా తీర్చిదిద్దుతాయోనని మండల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఎర్రగడ్డలో ఎర్రజెండా ఏకగ్రీవం

**8వ వార్డుకు దేవరకొండ నాగేశ్వరావు ఏకగ్రీవ ఎన్నిక**

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 22(జనం సాక్షి)**



తిరుమలాయపాలెం ఎర్రగడ్డ గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యుడిగా దేవరకొండ నాగేశ్వరావు ప్రమాణ స్వీకారం చేసిన క్షణం? అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియ కాదు. అది ఎర్రజెండా సాక్షిగా సాగిన మూడు దశాబ్దాల పోరాట జీవితం పొందిన ప్రజా గౌరవ ఘుడియ. ఎనిమిదో వార్డు నుంచి సిపిఎంఎల్ పార్టీ తరఫున దేవరకొండ నాగేశ్వరావు ఏకగ్రీవంగా అయ్యారు గత 30 సంవత్సరాలుగా సిపిఎంఎల్ పార్టీ ఎర్రజెండాను ఒక్క క్షణం కూడా వదలకుండా పట్టుకుని, కాలానికి తగ్గట్టు జెండాలు మార్చని విప్లవ నిబద్ధతకు దేవరకొండ నాగేశ్వరావు నిలువెత్తు ప్రతీక. పోటు ప్రసాద్ (పిపి) శిష్యుడిగా ఎర్రజెండా పట్టుకుని రాజకీయ బాట పట్టిన ఆయనకు పదవులు లక్ష్యం కాదు? ప్రజల ఆకలి, కష్టాలు, కన్నీళ్లే ఆయన రాజకీయ పాఠ్యపుస్తకం.ఎర్రగడ్డ గ్రామంలో ఏ సమస్య ఉన్న ముందువరుసలో నిలిచిన వ్యక్తి నాగేశ్వరావు. ఎర్రజెండా అంటే అధికారానికి దారి కాదు? అది త్యాగానికి, పోరాటానికి, ప్రజల పక్షాన నిలిచే ధైర్యానికి ప్రతీక అని తన జీవితంతోనే ఆయన నిరూపించారు. సోమవారం 8వ వార్డు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయడం, ఎర్రజెండా నీడలో పెరిగిన ఒక నిజాయితీ గల సేవకుడికి ప్రజలు ఇచ్చిన నమ్మకపు గౌరవం ఎర్రజెండా స్ఫూర్తితో ప్రజల పక్షాన నిలబడతానన్న సంకల్పంతో దేవరకొండ నాగేశ్వరావు చేసిన ఈ ప్రమాణ స్వీకారం,ఒక పోరాట ఘుడియగా నిలవనుంది.

# ప్రజల సూచనలు, సలహాలతో గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కరిస్తాం

**సులానగర్ సర్పంచ్,ఉప సర్పంచ్ గుగులోతు లక్ష్మణ్ నాయక్, ఉండేటి చెన్నయ్య**

**టేకులపల్లి, డిసెంబర్ 22(జనంసాక్షి):**



గ్రామ పంచాయతీ ప్రజల సూచనలు, సలహాలతో సమస్యలను పరిష్కరిస్తామని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సులానగర్ గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్లు గుగులోతు లక్ష్మా నాయక్, ఉండేటి చెన్నయ్య లు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ గా గుగులోతు లక్ష్మా నాయక్ భారీ మెజార్టీతో గెలుపొంది, వార్డు సభ్యులు కాంగ్రెస్ బలపరిచిన సభ్యులు 10 వార్డులకు గాను, ఏడుగురు విజయం సాధించడం విశేషం. వారిలో స్వర్గీయ మండల ప్రజాపరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు ఉండేటి ప్రసాద్ కుమారుడు ఉండేటి చెన్నై ను ఏకగ్రీవంగా ఉప సర్పంచ్ గా ఎన్నుకోవడంతో ప్రమాణ స్వీకారం చేసి పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకవర్గం సమన్వయంతో రాజకీయాల కతీతంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం పాటుపడతామని, గ్రామంలో నెలకొన్న అపరిష్కృత సమస్యలను గ్రామపంచాయతీ ప్రజల సూచనల సలహాల మేరకు కృషి చేస్తామన్నారు.

# నూతన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకార మహోత్సవం

## సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు కు ఘనంగా సన్మానం..

## పంచాయతీ కార్యాలయాల్లో నూతన పాలక వర్గంతో సందడి..











**మణుగూరు, డిసెంబర్ 22 (జనంసాక్షి):**
ప్రజాసేవకు నాంది ప్రజాస్వామ్యానికి బలమైన పునాది గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనను అందించాలని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్ల ను ప్రమాణ స్వీకార చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముందుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనను లక్ష్యంగా చేసుకొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్ధ అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని నూతన ప్రజా ప్రతినిధులకు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ సర్వతో ముఖాభివృద్ధికి తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.మణుగూరు మండలం 14 గ్రామపంచాయతీలైనా సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్, గాండ్ల సురేష్, బుగ్గ సర్పంచ్ శెట్టిపల్లి మాధవి, ఉపసర్పంచ్ తాటి ఆంజనేయులు, దమ్మక్కపేట సర్పంచ్ మేడి స్వరూప ఉపసర్పంచ్ ధను కొండ మహేష్, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, ఉపసర్పంచ్ కొమరం మధు కిరణ్, ఇప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్య, గట్టు మల్లారం సర్పంచ్ జాగిడి ప్రసాద్, ఉప సర్పంచ్ కొండ్రు శీను, కూనవరం సర్పంచ్ ఎనిక శ్వేత, ఉపసర్పంచ్ కోటం మనోజ్ కుమార్, లంక మల్లారం సర్పంచ్ పూనం రమేష్, ఉపసర్పంచ్ కోరగట్ల లాలయ్య, ముత్యాలమ్మ నగర్ సర్పంచ్ కొమరం జంపేశ్వరి, ఉపసర్పంచ్ బోడా శ్రీను నాయక్, పగిడేరు సర్పంచ్ కుంజా శ్రావణ్ కుమార్, ఉప సర్పంచ్ గువ్వా రాంబాబు, రామానుజవరం సర్పంచ్ కాలం కల్పన, ఉప సర్పంచ్ కొడాలి రాణి ,సాంబాయిగూడెం సర్పంచ్ చిడం ఉషారాణి ,ఉపసర్పంచ్ పులిగిల్ల రమేష్, తిర్లాపురం సర్పంచ్ పాయం చిట్టెమ్మ, ఉపసర్పంచ్ కంపెర్ల రాధ తో గూడెం సర్పంచ్ మడకం కృష్ణ, ఉపసర్పంచ్ కొమరం మహేష్ చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ లు వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. శ్రీనివాస్ రావు, ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , సుబ్బారెడ్డి నాయకులు కృష్ణంరాజు ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్యనాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్‌లో "నేషనల్ మ్యాథ్స్ డే" వేడుకలు




**ఖమ్మం, (జనంసాక్షి) :**
స్థానిక శ్రీనగర్‌కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో ప్రపంచమంతటితో జయహో భారత్ అనిపించిన ప్రపంచ గణిత మేధావి, గణిత మార్గదర్శి శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా జరుపుకొనే జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మ్యాథ్స్‌డేని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్ధులకు శ్రీనివాస రామానుజన్ యొక్క గొప్పతనాన్ని, వారి పరిశోధనలను తెలియజేస్తూ, వారి అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగరవేసిన గణిత మేధావి అని శ్రీనివాస రామానుజన్ గారు అతి పేద కుటుంబంలో జన్మించి గణితంలో ఎన్నో పరిశోధనలు చేసి 32 సంవత్సరాల వయస్సులోనే ప్రపంచ గణిత మేధావిగా ఉన్నతమైన వ్యక్తిగా ఎదిగారని చెబుతూ, రెజొనెన్స్ శ్రీనగర్‌లో గణితం పట్ల అభిరుచిని, ఆసక్తిని పెంపొందిస్తూ నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని తెలియజేస్తూ మ్యాథ్స్ ఇష్టంగా నేర్చుకుని పట్టు సాధించడం వలన ఇతర సబ్జెక్టులను తేలికగా నేర్చుకుంటూ కొత్త ఆవిష్కరణలు చేయుటకు మరియు పిల్లల అభివృద్ధికి ఎలా దోహదపడుతుందో చెప్పి వారిని ఉత్సాహ పరచడం జరిగినది. విద్యార్థులకు మరియు మ్యాథ్స్ ఉపాధ్యాయ బృందానికి మ్యాథ్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. స్కూల్ ఆవరణంలో విద్యార్థులు గణిత ప్రాజెక్టులు, మోడల్స్, చార్ట్ ?స, ఫజిల్స్ ప్రదర్శనకు పెట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా గణిత క్విజ్, ఫజిల్స్ వంటి పోటీలను నిర్వహించి గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందించి వారి నైపుణ్యాలను అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎస్ వి ఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో

# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, (జనంసాక్షి):**
స్థానిక శ్రీనివాస్ నగర్ లో గల ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల గణిత నమూనాలను, గణిత సూత్రా లను కృత్యాల రూపంలో అభివృద్ధి చేసి వాటి ని ప్రదర్శించి అందరికీ సులువుగా అర్థ మయ్యేలా వివరించడం జరిగింది. ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ లెక్కలు అంటే భయపడే పిల్లలు ఎక్కువ అని, ఆ సూత్రాల వెనుక లాజిక్‌ని అర్థం చేసుకుంటేనే గణితంలో రాణించగలుగుతారని అన్నారు. ఉపాధ్యాయులు జీవితాంతం లెక్కల చిక్కు ముడుల్ని విప్పేలా, బాల్యంలోనే గణితంపై పిల్లలకు ఆసక్తి కలిగేలా వాళ్ళని ప్రోత్సహించాలని అన్నారు. డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ, గణితంలో కాన్సెప్ట్ ని అర్థం చేసుకుంటే చాలు, కంఠస్థం చెయ్యవలసిన పనిలేదు.గణితం చాలా సులభం పిల్లలకు గణితంలో ఆసక్తి కల్పించేందుకు కావాల్సింది కాస్త ప్రోత్సాహం ఇంకాస్త ప్రేరణ అని అన్నారు. డైరెక్టర్ ఉమా మాట్లాడుతూ నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలకు అనుసంధానం చేయడం ద్వారా గణితాన్ని సులభంగా వివరించవచ్చని అందుకు కావాల్సిన నమూనాలను ఉపాధ్యాయులు రూపకల్పన చేసి చెప్పడం ద్వారా గణిత మేధావులను తయారు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు

## వరాహ అవతారంలో దర్శనమిచ్చిన రామయ్య..



**భద్రాచలం డిసెంబర్ 22 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం:దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి గాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారు ప్రతిరోజూ ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనమిస్తూ మురిపిస్తున్నారు. సోమవారం ఉత్సవాల్లో భాగంగా భద్రాద్రి రామయ్య వరాహ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. లోకకల్యాణం కోసం, భూమండలాన్ని రక్షించడం కోసం శ్రీమహావిష్ణువు ధరించిన ఈ అవతారంలో స్వామివారిని చూడటానికి భక్తులు భారీగా తరలివచ్చారు. అర్చక స్వాములు స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకారాలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణల మధ్య ధూపదీప నైవేద్యాలు సమర్పించారు: స్వామివారి దశావతారాల్లో ఒకటైన వరాహ రూపంలో రామయ్యను దర్శించుకుంటే సకల పాపాలు తొలగి, శుభం కలుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. ముందుముందు జరగనున్న వైకుంఠ ద్వార దర్శనం (ఉత్తర ద్వార దర్శనం), గోదావరిలో తెప్పోత్సవం కోసం దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ముక్కోటి ఏకాదశి నాటికి భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండటంతో క్యూలైన్లు, తాగునీరు, భద్రతా పరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ అధ్యయనోత్సవాలు ఆలయ సంప్రదాయం ప్రకారం 21 రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ కాలంలో స్వామివారు దశావతార రూపాల్లోభక్తులను అనుగ్రహించనున్నారు.

# సర్పంచ్ గా ఆదరించి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటా

## నిరంతరం ప్రజలకు అండగా ఉంటూ ఆదర్శ పంచాయతీగా ఎర్రబోయినపల్లిని తీర్చిదిద్దుతా

## సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు స్పష్టం

**కల్లూరు డిసెంబర్ 22 (జనంసాక్షి):**
ఎన్నో అవాంతరాలు అడ్డంకుల నడుమ ఉత్కంఠ భరితంగా జరిగిన ఎర్ర బోయినపల్లి సర్పంచి ఎన్నికల పోరులో సిపిఎం, టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా ప్రజలు తనకు అండగా నిలబడి ఓట్లు వేసితనను ఆదరించి అత్యధిక మెజార్టీతో సర్పంచిగా గెలిపించిన ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి రుణం తీర్చుకునే విధంగా ఎర్రబోయినపల్లి గ్రామపంచాయతీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పొట్రు శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన సర్పంచ్, పాలకవర్గము సభ్యుల ప్రమాణస్వీకారమహోత్సవం సోమవారం జరిగింది. యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ గా నూతనంగాఎన్నికైన పోట్రు శ్రీనివాసరావుతో పాటు పాలకవర్గ సభ్యులు గ్రామ స్పెషల్ ఆఫీసర్ గ్రామ సెక్రెటరీ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రజలందరితో సమన్వయంగా వ్యవహరిస్తూ గ్రామాన్ని సమాగ్రాభివృద్ధి చేస్తానని తెలిపారు. రైతుల ఆయకట్టు రహదారుల అభివృద్ధి అంతర్గత రహదారుల అభివృద్ధి చేస్తానన్నారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ప్రణాళిక ప్రకారం గ్రామ అభివృద్ధికి ఖర్చు చేసి ఆదర్శవంతమైన పంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. అదేవిధంగా గ్రామంలో పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి తాను అండగా నిలబడి ఎటువంటి కష్టం వచ్చినా ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరంనూతనంగా పంచాయతీ సర్పంచ్ గా బాధ్యతలు



చేపట్టిన పోట్రు శ్రీనివాసరావును మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు, పలువురు పుర ప్రముఖులు, పార్టీ నాయకులు అభిమానులు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ పొట్రు శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు పుసులూరు శ్రీనివాసరావు, కొమ్మినేని నరసింహారావు, రామకృష్ణ, సింగిశాల ప్రసాద్, కొంగల లేహం, గద్దె నరేష్, పొట్రు కిరణ్ కుమార్ తదితరులతోపాటు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల మధ్య గ్రామ సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారోత్సవం

**చంద్రుగొండ, డిసెంబర్ 22 (జనంసాక్షి):**
ఆనందోత్సవాల మధ్య నూతన సర్పంచులుగా ఎన్నికైన వారు ఆయా పంచాయతీలో అధికారుల సమక్షంలో అభిమానులు వివిధ పార్టీల నాయకుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. వారితో పాటుగా వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి గ్రామాల అభివృద్ధికి తమ తోడ్పాటు అందిస్తామని పార్టీలకతీతంగా ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. గ్రామస్తులు వివిధ పార్టీల వారు అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు అధికారులు సెక్రటరీలు పాల్గొన్నారు.



## ఫిబ్రవరిలో జరగబోయే ఫౌండేషన్ లిటరరీ సర్వేకి

# పిల్లలను సన్నద్ధం చేయాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి నాగ రాజశేఖర్



**టేకులపల్లి, డిసెంబర్ 22(జనంసాక్షి):**
భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో నిర్వహించనున్న ఫౌండేషన్ లిటరరీ సర్వేకు పిల్లలను సన్నద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అకాడమి మానిటరింగ్ అధికారి ఏ నాగ రాజశేఖర్ తెలిపారు. సోమవారం టేకులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మూడు కాంప్లెక్స్ లు టేకులపల్లి,బోడు, కుంటల కాంప్లెక్స్ లో ఆయన పాల్గొని మాట్లాడారు.టేకులపల్లి మండలం లోని బొమ్మనపల్లి, టేకులపల్లి లో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరైన ఆయన కాంప్లెక్స్ మీటింగ్లో గణిత దినోత్సవంలో భాగంగా శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పూల మాలలు వేశారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ జూలైలో జరిగిన బేస్ లైన్ పరీక్ష, నవంబర్లో జరిగిన మిడ్లైన్ పరీక్షల ఫలితాల ఆధారంగా కనీస సామర్థ్యాలు లేని పిల్లలను గుర్తించి వారిలో సామర్థ్యాల పెంపుదలే లక్ష్యంగా బోధనా అభ్యసన వ్యూహాలను ఏర్పరచు కోవాలని, తదను గుణంగా వనరులను వినియోగిం చుకొని బోధనా అభ్యసన ప్రక్రియలను నిర్వహిం చా లని సూచించారు. అంతకుముందు విద్యార్థుల సామర్థ్యాలను మిడ్లైన్ పరీక్ష ఆధారంగా పాఠశాల వారీగా విశ్లేషించి, స్లో లెర్నర్స్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలో పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ రావు, కాంప్లెక్స్ సెక్రటరి బాణోత్ లక్ష్మా, ఉపాధ్యాయులు మంగీలాల్, నరేష్ , దేవదాసు, శ్రీనివాసరావు,రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి తమ ధ్యేయం

# ప్రజాసేవకే తమ జీవితం అంకితం

- పారదర్శక పాలన అందించి పేరువంచ పంచాయతీని ఆదర్శంగా అభివృద్ధి చేస్తా
- సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి





**కల్లూరు డిసెంబర్ 22(జనంసాక్షి)**
ఈనెల 17వ తేదీన జరిగిన సర్పంచ్ ఎన్నికల పోరులో పేరువంచ గ్రామ పంచాయతీ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల రణరంగంలో నిలిచిన తనను ఆశీర్వదించి ఆదరించి అండగా నిలబడి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి పేరువంచ గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని దిద్దుతానని సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన సర్పంచ్, పాలకవర్గము సభ్యుల ప్రమాణస్వీకారమహోత్సవం సోమవారం జరిగింది. పేరువంచ గ్రామ సర్పంచ్ గా నూతనంగాఎన్నికైన కీసర నిర్మలతో పాటు పాలకవర్గ సభ్యులు అధికారుల ఏ సి డిపి ఓ. రత్న కార్యదర్శి రాజు,ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా ప్రజలందరితో సమన్వయంగా వ్యవహరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తానన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జిల్లా మంత్రులు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల, నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎంబట్టి విక్రమార్క సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ గ్రామ లో నెలకొన్న సమస్యల పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే నిధు లను ప్రణాళిక ప్రకారం గ్రామ అభివృద్ధికి ఖర్చు చేసి ఆదర్శవంతమైన పంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. అదేవిధంగా ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి తాను అండగా నిలబడి ఎటువంటి కష్టం వచ్చినా ఆదుకుంటానని అన్నారు, ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కీసర నిర్మలను పలువురు పుర ప్రముఖులు, పార్టీ నాయకులు అభిమానులు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి దంపతులు, పాలకవర్గం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరిమి కృష్ణవేణి వార్డు సభ్యులు నాయకులు జోన బోయిన గోపాలరావు, పరిమి భరత్, పాశం శ్రీను రాయల మారేష్, కొండపల్లి మురళి, కోట బన్నీ, జోన బోయిన పుష్పలత, బడుగు వెంకటేశ్వర్లు కొనకళ్ళ తిరుపతిరావు తదితరులతోపాటు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

**చింతలపాలెం(జనంసాక్షి)**



సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో ఇటీవల ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ గా చెన్నకేశి వెంకయ్య మరియు ఉపసర్పంచ్ గా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు వార్డు సభ్యులను ఎంపీఓ భూపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేపించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి ,తాజా మాజీ పిఏసిఎస్ చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి సీనియర్ నాయకులు గోపిరెడ్డి పుల్లారెడ్డి, అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి,కొండా వీరారెడ్డి, దేశాల దశలరామయ్య,ఉప సర్పంచ్ రామిశెట్టి బాబురావు,కలగొట్ల రాంరెడ్డి కలగొట్ల బాల్ రెడ్డి,గ్రామ కార్యదర్శి సైదులు,మండల సోషల్ మీడియా కన్వీనర్ దొంగల కార్తీక్,నాయ కులు,యూత్ నాయకులు,మహిళా సోదరీ మణులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

## ◆ పెన్షనర్ల పై కేంద్రం నిర్లక్ష్యం: మాజీ ఎమ్మెల్యే జూలకంటి




**మిర్యాలగూడ, డిసెంబర్ 21,( జనంసాక్షి):** మిర్యాలగూడ లోని స్థానిక యస్.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా3వ మహాసభలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సీనియర్ నాయకులు పాదూరి విద్యాసాగర్ రెడ్డి, సంఘ పతాకాన్నివి.బంగారయ్యలు ఆవిష్కరిం చారు. ఈ మహాసభలకు జిల్లా అధ్యక్షుడు నూకల జగదీశ్ చంద్ర అధ్యక్షత వహించగా మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు అనుముల మధుసూదన్ రెడ్డి స్వాగతం ఉపన్యాసం చేశారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథిగావిచ్చేసిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లపై నిర్లక్ష్య వైఖరిస్తుందని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలన్నారు. సామాజిక బాధ్యతగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడి తమ హక్కులను పెన్షనర్లు సాధించుకోవాలన్నారు.రాజ్యాంగం ప్రకారం పాలకులు నడుచుకోవడం లేదని పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ నైతిక విలువలనుపాటించకపోవడం వల్ల సమాజంలో అభివృద్ధి కుంటు బడిందని,ఇటీవల కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టి 8 గంట నుండి 12 గంటలకు మార్చడం కార్మికులను బలహీన పరుస్తున్నదన్నారు. గ్రామీణ ఉపాధి పథకం పేరులో గాంధీ పేరును తీసివేసి అందులో అనేక మార్పులు చేసి పేద ప్రజలకు అన్యాయం చేసిందని అన్నారు.మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ పి.ఎఫ్.ఆర్.డి.ఏ చట్టాన్ని రద్దు చేయాలని, కేంద్ర ఉద్యోగులకు వర్తింపజేసిన పెన్షన్ వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని, విద్య రంగాలని సంస్కరించి ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రజలకు ఉచిత విద్యా వైద్య సౌకర్యాలను కలిగించాలన్నారు. ఉచిత పథకాల వల్ల ప్రయోజనం లేదని వాటి స్థానంలో ఉత్పాదక శక్తిని పెంచే పథకాలను ప్రవేశపెట్టి నిరుద్యోగ సమస్యను తీర్చాలని టాప్రా సంఘం అభ్యుదయ పెన్షనర్ల సంఘంగాఎదగాలన్నారు. ప్రజల నుంచి ఒత్తిడి పెరిగినప్పుడే ప్రభుత్వం కార్పొరేట్ వైద్యాన్ని ప్రోత్సహించడం ఆపుతుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల కార్మిక నాయకులు ఎం. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వము పెన్షన్ల ప్రయోజనాలు వారి హక్కులపై దాడి చేస్తుందని అతి తక్కువ ఈపీఎస్ పెన్షన్ రూ.1000 అంతకు తక్కువ పొందుతున్న వారు 38 లక్షల మంది ఉన్నారని,వారికి కనీస పెన్షన్ పెంచకపోగా వారికున్న అనేక ప్రయోజనాలపై చట్ట సవరణల పేరుతో రద్దు చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం పెన్షన్ నిధులను షేర్ మార్కెట్ లో పెన్షనర్ల కొరకు కాక కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని ఇది అన్యాయమని దీనిని ఎదిరించి ఉద్యమాలను ప్రజా ఉద్యమాలుగా మార్చాలని ప్రభుత్వ ఉద్యోగుల పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకపోగా ప్రస్తుతం పెన్షనర్లు పొందుతున్న అనేక ప్రయోజనాలపై వివిధ చట్టాల పేరుతో దాడి చేస్తుందని దీనితో డిఎస్ నకారా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లం ఘించి నట్లవుతుందన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పోతుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పెన్షన్ కార్పస్ ఫండ్ లో 8 లక్షల 88 వేల కోట్లు జమ కాగా దాని పై వడ్డీ 58 లక్షల కోట్లు అని, ఈపీఎస్ పెన్షన్ రూపంగా చెల్లిస్తున్నది 23 వేల కోట్లు అని మిగతా 35 వేల కోట్లు ప్రభుత్వ ఖజానాలో జమ అయినప్పటికీ పెన్షనర్లకు ఎలాంటి లాభం జరగలేదన్నారు. తెలంగాణ లో 4 లక్షల 25వేల ఉన్నారని అందులో 83 వేల మందికి హైయ్యర్ పెన్షన్ ఇస్తున్నారని 3 లక్షల 42 వేల మందికి కనీస పెన్షన్ రూ.9000 చెల్లించాలని సంవత్సరానికి రూ.20,000 కోట్లు బడ్జెట్లో కేటాయిస్తే కనీస పెన్షన్ ఇవ్వవచ్చునని అన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ పెన్షనర్ల కు 5 డిఏలు పెండింగ్ లో పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురి చేసిందని రెండవ పిఆర్సి ని ప్రకటించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని,2024 మార్చి తర్వాత ఉద్యోగులకు పెన్షనరి బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని హెల్త్ కార్డులపై కార్పొరేట్ హాస్పిటల్లో నగదు రహిత వైద్యాన్నిఅందించాలని,జిపిఎఫ్, లీవ్ ఎన్కాష్మెంట్ తదితర బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగామిర్యాలగూడ ఏటీవో కడారి ప్రేమ్ చంద్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపల్లి రాఫెల్, టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యామ్ సుందర్, జిల్లా కోశాధికారి అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వాడపల్లి రమేష్,సంఘం సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి, కుంభం సత్తిరెడ్డి, జి. సత్యనారాయణ, ఎల్. మాధవరెడ్డి ,వి. ప్రకాశరావు టి. రామావతారం తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం

## ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గాలకు అభినందనలు తెలిపిన మంత్రి పొంగలేటి..



**కూసుమంచి,డిసెంబర్ 22 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 11, 14,17వ తేదీలలో జరిగిన పంచాయితీ పాలకవర్గాల ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 22వ తేదీన ఎన్నికైన నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం జరుగుతుండగా ఈనెల 14వతేదీ జరిగిన రెండో విడత పంచాయితీ ఎన్నికలు కూసుమంచి మండలంలోని 41 గ్రామపంచాయతీలు 364 వార్డు సభ్యులకు జరిగిన ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులకు ప్రమాణ స్వీకారం సోమవారం రోజున ఆయా గ్రామ పంచాయతీలలో గతంలో ఆయా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమింపబడిన ప్రభుత్వ అధికారులచే ఆయా పార్టీలకు చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు నూతనం గా ఎన్నికైన ప్రజాప్రతినిధుల వెంట రాగా మేళతాళాలతో డిజె సౌండ్ల ఊరేగింపు లతో పంచాయతీ కార్యాలయాలకు చేరుకొని అక్కడ వారు ప్రమాణ స్వీకారం చేసినారు. అనంతరం గెలిచిన ఆనందంలో ఒకరినొకరు ఆలింగణం చేసుకొని మిఠాయిలు పంచిపెట్టారు. సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేసిన మండలం లో నూతన పాలకవర్గాల అన్నింటికీ స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారికి అభినందనలు తెలుపుతూ ప్రజలు ఇచ్చిన తీర్పుని గౌరవించి ప్రజల కష్టసుఖాలలో ఎల్లప్పుడూ ప్రజా ప్రతినిధులు ప్రజా సేవలో ఉండాలని ఆయన నూతన ప్రజా ప్రతినిధులను కోరారు.



# జిన్నాయిచింత గ్రామ నూతన సర్పంచ్‌గా వడ్లమాల పుష్పలత ప్రమాణ స్వీకారం..

**గుర్రంపోడు డిసెంబర్ 22(జనంసాక్షి)** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం జిన్నాయి చింత గ్రామంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ కార్యదర్శి స్వీటీ నూతన సర్పంచ్ వడ్లమాల పుష్పలత, ఉప సర్పంచ్ కట్టెబోయిన వెంకటయ్యతో పాటు వార్డు సభ్యులతో ఆమె ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన సర్పంచ్ పుష్పలత మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా అందరిని కలుపుకొని పని చేస్తానని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భూతం రేణుక, వల్కి మల్లేష్, వడ్లమాల సుధాకర్,పొనుగోటి నర్సింహారావు, గొర్ల సరిత, వడ్లమాల సంధ్య, భూతం వెంకటయ్య, పొనుగోటి అర్జున్ రావు, యాసలా అంజల్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు భూతం తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

# పెనుబల్లి గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గప్రమాణ స్వీకారం



**పెనుబల్లి, డిసెంబర్ 22 (జనంసాక్షి):** మండల హెడ్ క్వార్టర్అయిన పెనుబల్లి గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేసింది, గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిబాణోత్ పాప వార్డ్ మెంబర్లతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ప్రమాణస్వీకారంచేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాప మాట్లాడుతూ సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు ముందుగా బిఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబుకు,బి ఆర్ ఎస్ నాయకులకు, ఆయన అనుచరగణానికి, గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారని అన్నారు, సుధాకర్ బాబు ఆశీస్సులతో గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిపదంలో నడిపిస్తానని అన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పేరు మార్పు చేయవద్దు



**పెనుబల్లి, డిసెంబర్ 22(జనంసాక్షి)** మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకం పేరును తొలగించవద్దని పెనుబల్లి మండల ఆర్యవైశ్య సంఘం సోమవారం తాసిల్దారు శ్రీనివాస్ యాదవ్ కు వినతిపత్రం అందజేశారు. ఎన్డీయే ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతియ ఉపాధి హామీ పథనీ పేరును మార్పు చేయాలని ఆలోచనలో ఉన్నదని,అట్టి ఆలోచనని విరమించుకోవాలని, మహాత్మాగాంధీ పేరును తొలగించినట్లయితే ఆర్యవైశ్య సంఘం ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పసుమర్తి విశ్వనాథ్,మిట్టపల్లి కిరణ్ కుమార్,ఆచంటి శ్రీనివాసరావు, నాగుబండి ప్రభాకర్ రావు, చిట్లూరి సత్యనారాయణ, ఆచంటి పుల్లారావు,మిట్టపల్లి నరేంద్ర కుమార్,చిట్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొలువైన గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాలు

◆గ్రామాభివృద్ధికి పాటుపడతాం
◆ప్రమాణ స్వీకారం లో నూతన సర్పంచుల ప్రతిజ్ఞ
◆అందంగా ముస్తాబైన గ్రామపంచాయతీ కార్యాలయాలు



**తుంగతుర్తి డిసెంబర్ 22 (జనంసాక్షి)** మండల వ్యాప్తంగా ఉన్న 24 గ్రామపంచాయతీలలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచులు పదవీ బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలలో పండుగ వాతావరణం నెలకొంది, గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు ఉదయం 10 గంటలకే గ్రామపంచాయతీ చేరుకున్నారు, ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాలను పంచాయతీ కార్యదర్శులు సుందరంగా అలంకరించి టెంట్లు వేశారు, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులు వార్డ్ మెంబర్లు ఉప సర్పంచ్లతో ప్రమాణ స్వీకారం చేయించారు, మేజర్ గ్రామపంచాయతీలైన తుంగతుర్తిలో సర్పంచ్ మల్లెపాక సాయిబాబాతో ప్రత్యేక అధికారి తహసిల్దార్, దయానందం, వెంపటి లో ప్రత్యేక అధికారి ఎంపీడీవో శేషు కుమార్, అన్నారంలో సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి తో ప్రత్యేక అధికారి స్థానిక జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు నూతన సర్పంచుల చేత ప్రమాణస్వీకారం చేయించారు అనంతరం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎన్నికైన నూతన సర్పంచులు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికలు వరకు మాత్రమే ఉంటాయని అనంతరం రాజకీయాలు పక్కనపెట్టి గ్రామాభివృద్ధి కోసం అందరి సలహాలు సూచనలతో ముందుకు వెళ్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు, ముఖ్యంగా గ్రామాలలో మంచినీరు, పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తామని వాటితోపాటు గ్రామంలో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటామన్నారు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించడంలో తమ వంతు కృషి చేస్తామన్నారు, అధికారులకు ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు,ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పదవి స్వీకరణ ప్రమాణం చేసిన కొత్త సర్పంచులు , ఉపసర్పంచులు

**తిరుమలగిరి (సాగర్) డిసెంబర్ 22,(జనంసాక్షి):** మండలంలో ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు , ఉపసర్పంచులు ,వార్డు మెంబర్లు సోమవారం పదవి స్వీకార ప్రమాణం చేసినారు. ప్రమాణం చేసిన సర్పంచుల వివరాలు , తిరుమలగిరి, పగడాల పున్నమ్మ .రంగుండ్ల ,ఆంగోత్ గోపాల్ . తూటిపేట తండా, రమావత్ మన్ని . అల్వాల,నాంపల్లి లక్ష్మి .తెట్టేకుంట ,గోగు బాలయ్య . శ్రీరాంపురం,విజయ. ఎల్లాపురం, రాజు. ఎల్లాపురం తండ ,కుర్ర సక్రి . కొంపెల్లి , జంగాల సాలమ్మ .చిల్కాపురం,ఖమ్మంపాటి శ్రీను . సుంకి శాల తండా,సరోజ . బోయగూడెం,వంగూరి సురేష్ .రాజవరం,వెంకటయ్య . నేతాపురం,బాసి రెడ్డి శ్రీనివాసరెడ్డి . ధన్సింగ్ తండా,దూప్ సింగ్ నాయక్ . మేఘ్య తండా ,కిరణ్.ఎర్ర చెరువు తండా,రమావత్ చిన్ని .నెల్లికల్, వట్టాల శ్రీను . చెంచు వానితండా,జటావత్ దస్రు నాయక్ . బట్టు వెంకన్న బావి తండ,జటావత్ లైలా . చింతలపాలెం,మేరావత్ కమిలి . నాగార్జున పేట,ఆంగోతు శ్రీను . గట్టుమీద తండా ,రామావత్ సోనీ.నాయకుని తండా, మేరావత్ పూల .తిమ్మాయి పాలెం, జరుపుల తులసి . సపావత్



తండా, జటావత్ బిక్కు నాయక్. గోడు మడక, నేనావత్ పికిలి . జాల్ తండా, జటావత్ భామిని . తునికి నూతల, జటావత్ బిచ్చు నాయక్. గరిక నట్టు తండా, సపావత్ బాలు నాయక్. కిచ్యా తండా, వాంకుడోత్ లాలు నాయక్. పెద్ద బావి తండా, జటావత్ కమల కస్నా నాయక్.శీతల తండా, ఇస్లావత్ అంబాలి బాలు నాయక్. పిల్లి గుండ్ల తండా,జటావత్ సక్కా నాయక్. జువ్విచెట్టు తండా, భక్ష నాయక్ లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అభ్యర్థులకు నాయకులు ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన సర్పంచులు, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం..

నేరేడుచర్ల (జనంసాక్షి) : మండలంలోని 19 గ్రామపంచాయతీ కార్యాలయాలలో నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేసి,పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు మాట్లాడుతూ. ప్రజలు మాపై నమ్మకంతో గెలిపించి నందుకు,గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తామని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,గ్రామ సమస్యలు పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమాలలో అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





కొండమల్లేపల్లి మండల పరిధిలోని దేవరోని తండ గ్రామ సర్పంచుగా ఇస్లావత్ సరిత శ్రీను నాయక్ సోమవారం ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి సేవ చేయడానికి గ్రామ సర్పంచుగా అవకాశం కల్పించిన ప్రజలకు, యువతకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుగా ఐదేళ్లు మా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తూ గ్రామ అభివృద్ధికి తన వంతుగా విశేషంగా కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలన్నీ సమిష్టిగా నిర్ణయం తీసుకొని సమస్యల పరిష్కారం కోసం ముందుకెళ్తానన్నారు. ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో దేవరోని తండా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.



# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డు సభ్యులు సన్మానం..

**నేరేడుచర్ల (జనంసాక్షి) :** మండలంలో ఫత్తేపురం గ్రామ ఎనిమిదవ వార్డు మెంబర్,ఉప సర్పంచ్ అరే సైదులు,నాలుగవ వార్డ్ మెంబర్ చింతకుంట్ల రాజేష్ రెడ్డి,ఐదవ వార్డ్ మెంబర్ రాచూరి శ్రీలత,ఆరో వార్డు మెంబర్ కలకోట్ల అనురాధ లకు, పెంచికల్ దిన్నె గ్రామ బిజెపి,బిఆర్ఎస్ పార్టీల ఉమ్మడి సర్పంచ్ చిన్నసోముల నర్సింగ్, బిజెపి తొమ్మిదవ వార్డు మెంబర్ సోమన బోయిన మురళి యాదవ్, దాసారం గ్రామ బిజెపి,బిఆర్ఎస్ పార్టీల ఉమ్మడి సర్పంచ్ చింతకుంట్ల వీరారెడ్డి, బిజెపి ఏడవ వార్డు మెంబర్ కొండేటి సుధాకర్ రెడ్డి, జానలదిన్నె నాల్గవ వార్డు బిజెపి అభ్యర్థి చాడ చిన్న వెంకటరెడ్డి లకు మండల అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి,రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా ట్రెజరర్ తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చిలక రాజు కరుణాకర్, జిల్లా నాయకులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సంద్యాల పెద్ద వెంకటరెడ్డి, కొనుగంటి శ్రీనివాస్ రెడ్డి, జగన్, చాడ సావిత్రమ్మ , దేవిరెడ్డి నాగిరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో కొలువుదీరిన కొత్త పాలకవర్గం

**సంస్థాన్ నారాయణపురం. డిసెంబర్ 22. (జనం సాక్షి):** సంస్థాన్ నారాయణపురం కొత్తగూడెం లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం కొలువుదీరింది. గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి,ప్రజాసేవే లక్ష్యంగా పాలన సాగిస్తామని, అన్నారు. కొత్తగూడెంలో నెలకొన్న సమస్యలను త్వరతగతిన నూతన పాలకవర్గం సహకారంతో పరిష్కరిస్తానని, తెలిపారు. నా పైన నమ్మకంతో మెజార్టీతో గెలిపించిన కొత్తగూడెం గ్రామ ప్రజలకు, నా గెలుపుకు సహకరించిన సిపిఎం పార్టీ నాయకులకు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కొంపల్లి లో స్వచ్ఛ కొంపెల్లి స్వచ్ఛ స్వరాజ్ కార్యక్రమం

**తిరుమలగిరి (సాగర్) డిసెంబర్ 22 ,(జనంసాక్షి):** కొంపల్లి గ్రామంలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జంగాల సాలమ్మ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారానికి ముందు స్వచ్ఛ కొంపెల్లి స్వచ్ఛ స్వరాజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుమలగిరి సాగర్ ఎస్సై కె వీరశేఖర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులను ప్రజలు కార్యకర్తలు శుభ్రం చేశారు. అనంతరం జంగాల సాలమ్మ మాట్లాడుతూ తాను సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు ఆమె తెలిపారు. తన పాలనలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగాల రవీందర్, మాజీ సర్పంచ్ కాంసాని శ్రీనివాస్ రెడ్డి,నారాయణరెడ్డి వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మోజి గూడెం సర్పంచ్ గా జువ్వి నరసింహ ప్రమాణ స్వీకారం



**చౌటుప్పల్ డిసెంబర్ 22(జనం సాక్షి )**మండలం ధర్మోజి గూడెం సర్పంచ్ గా జువ్వి నరసింహ, ఉప సర్పంచ్ గా ఫకీరు శ్రీనివాస్ రెడ్డి లు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. గ్రామప్రత్యేక అధికారి ఎంపీఓ అంజిరెడ్డి సర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నరసింహ తాను ఇచ్చిన హామీలో భాగంగా గ్రామం నుంచి కోతులను పట్టినందుకుగాను గ్రామ పెద్దలకు రూ. 1లక్ష విరాళంగా అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయమన్నారు. తాను ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తా న న్నారు. అదేవిధంగా గ్రామంలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తా న న్నారు. పాలకవర్గంతోపాటు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యుడు శ్రీనివాస్, 2వ వార్డు సభ్యురాలు సామిడి సంధ్య నాగరాజు రెడ్డి, 3వ వార్డు సభ్యురాలు ఐతరాజు శారద లింగస్వామి, 4వ వార్డు సభ్యుడు రాచకొండ భార్గవ్, 5వ వార్డు సభ్యురాలు జీడిమెట్ల శోభ కొండలు, 6వ వార్డు సభ్యుడు గునుగంటి వెంకటేష్, 7వ వార్డు సభ్యురాలు జంగం వెంకటమ్మ అంజయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్ లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార వేడుకలు





**రామన్నపేట, డిసెంబర్ 22 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన ముగిసి, ప్రజాస్వామ్య బద్ధమైన నూతన పాలకవర్గాలు సోమ వారం కొలువు తీరాయి. దాదాపు రెండేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత గ్రామ పంచాయతీ లకు పునర్వైభవం లభించింది. మండలం లోని 24 గ్రామ పంచాయతీలలో నూతనం గా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు వారి వారి గ్రామ పంచా యతీలలో ప్రత్యేక అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన గరిక సత్య నారాయణ, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై గెలు పొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా అందరిని కలుపుకొని రామన్నపేట గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, మందడి ప్రభాకర్ రెడ్డి, జమీరుద్దీన్, వనం చంద్రశేఖర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట, డిసెంబర్ 22 (జనంసాక్షి):** రామన్నపేట మండలంలోని తుమ్మలగూడెం గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్, బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్, సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్, పల్లివాడ గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్, కుంకుడుపముల గ్రామ సర్పంచ్ గొలుసుల సత్తయ్య , నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## జిబ్లాక్‌పల్లి సర్పంచ్‌గా ఆర్ల కావ్య వెంకటేష్ ప్రమాణ స్వీకారం



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 22 (జనంసాక్షి):** మండల పరిధిలోని జిబ్లాక్‌పల్లి గ్రామానికి నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ఆర్ల కావ్య వెంకటేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రామ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు కూడా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, గ్రామస్తులు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ కావ్య వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు, వీధి విద్యుత్ దీపాలు, డ్రైనేజీ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నూతన సర్పంచ్‌ను ఘనంగా సన్మానించారు. నూతన నాయకత్వంతో జిబ్లాక్‌పల్లి గ్రామం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందనే విశ్వాసాన్ని ప్రజలు వ్యక్తం చేశారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో హాలియాలో నేత్రదానం

**హాలియా డిసెంబర్ 22 జనం సాక్షి:**
వాసవి క్లబ్ గ్రేటర్ హాలియా, వాసవి వనిత క్లబ్ హాలియా వారి ఆధ్వర్యంలో హాలియాలో నేత్రదాన కార్యక్రమం నిర్వహించారు. హాలియా పట్టణానికి చెందినగందె పాపారావు మాతృమూర్తి( తల్లి)అనసూర్య చనిపోవడంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐ అండ్ ఆర్గాన్ డొనేషన్ చైర్మన్ మిట్టపల్లి విజయభాస్కర్ రావు వెంటనే డైమండ్ నేత్రనిధి ప్రతినిధులకు సమాచారం అందించారు. అనసూర్య కుటుంబ సభ్యులకు నేత్రదానం ప్రాముఖ్యతను వివరించి, వారి సమ్మతితో నేత్రాలను సేకరించి డైమండ్ నేత్రనిధి ద్వారా అగర్వాల్ హాస్పిటల్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో అనసూర్య కుటుంబ సభ్యులు, ఇంటర్నేషనల్ ఐ అండ్ ఆర్గాన్ డొనేషన్ చైర్మన్ మిట్టపల్లి విజయభాస్కర్‌రావు, మిట్టపల్లి ప్రశాంత్, మిట్టపల్లి శివకుమార్, మిట్టపల్లి పవన్, డైమండ్ నేత్రనిధి టెక్నీషియన్ బచ్చలకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం రోజే పనులు ప్రారంభం

### సర్పంచ్ పాలకూరి రమాదేవి



మునుగోడు డిసెంబర్22 (జనంసాక్షి):
ప్రమాణ స్వీకారం రోజే పనులు ప్రారంభించిన మునుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకూరి రమాదేవి. ప్రమాణస్వీకారంతో దనంతరం మునుగోడు మండల కేంద్రంలోని ఒకటో వార్డు సందర్శించి కాలనీలోని ఎల్లమ్మ ఆలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి కాలనీలో వీధిలైట్లు లేకపోవడంతో స్తంభాలకు వీధిలైట్లను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, ఉప సర్పంచ్ ఉప్పు నూతల సుగుణమ్మ, ఒకటో వార్డుమెంబర్ పందుల నీత రాజేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి,ఎస్సార్ వెంకటేశ్వర్లు,తదితరులు ఉన్నారు.

### పిల్లాయిపల్లి నూతన గ్రామపంచాయతీ

## పాలకవర్గం ప్రమాణ స్వీకారం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుంభమ అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 22(జనం సాక్షి):**
మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌గా మహాలక్ష్మి దానయ్య, ఉప సర్పంచ్‌గా బందారపు లక్ష్మయ్య గౌడ్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవ రెడ్డి, నాయకులు తోట శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ లను అభినందించిన సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

**సంస్థాన్ నారాయణపురం. డిసెంబర్ 22. ( జనంసాక్షి):**
సంస్థాన్ నారాయణపురం. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోని నూతనంగా ఎన్నికైన సీపీఐ సర్పంచ్ లు కురిమిద్దే వినోద శ్రీనివాస్, ముత్యాల అంజయ్య, లను ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, రావుల ప్రశాంత్ లను సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు లు అభినందనలు తెలిపారు. వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల విశ్వాసం తో బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ లు గ్రామాభివృద్ధి నీ మన లక్ష్యం గా పెట్టుకుని పని చేయాలని ఆయన సూచించారు. పారదర్శక



పాలన సంక్షేమ పథకాలు సమర్థాముల మౌలిక సదుపాయాలు మెరుగుదలపై దృష్టి సారించాలని కోరారు. ప్రజలతో సన్నిహితంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తాయని అన్నారు. సంస్థాన్ నారాయణపురం సీపీఐ మద్దతు తో విజయం సాధించిన కాంగ్రెస్




సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ నాయకులు కలకొండ సంజీవ, బి. జగన్, పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.




## గాంధీజీ విద్యాసంస్థలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**చండూరు డిసెంబర్ 22 (జనంసాక్షి)**
భారతీయ గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థల్లో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు శ్రీనివాసా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన కృషి గురించి నేటి తరానికి అవగాహన కల్పించడమే కాకుండా మన దేశంలో గణితశాస్త్ర అధ్యయానికి అదనపు ప్రోత్సాహం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేష ణాత్మకంగా గ్రహించి, సాధన చేసి, పట్టు సాధించి విజయవకాశాలను మెరుగుపరచుకొని, సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు. గణితం కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, రోజువారి జీవితంలో దాని ప్రాముఖ్యతను, సృజనాత్మకతలను తెలియపరచాలన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత బోధన పరికరాలతో మేల నిర్వహించారు. విద్యార్థులు గణిత శాస్త్ర పాటలతో చేసిన డ్యాన్సులు అలరించాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

### మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో విశేష కార్యక్రమాలు

**హాలియా, డిసెంబర్ 22 జనంసాక్షి:**
నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాలధారుల పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నోముల భగత్ ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా మండపం ఆకర్షణగా నిలిచింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారు.




సూర్యాపేట మండలంలోని ఎర్కారం గ్రామ నూతన సర్పంచ్ కుంటిగొర్ల శ్రీనివాస్ యాదవ్,ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



## కాప్రాయిపల్లిలో నూతన సర్పంచ్ నర్మద సత్యనారాయణ ప్రమాణ స్వీకారం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 22 (జనం సాక్షి):
మండలంలోని కాప్రాయిపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన రాగిరు నర్మద సత్యనారాయణ సోమవారం అధికారికంగా సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఉప సర్పంచ్‌గా మార్గం వెంకటేష్ ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ సచివాలయంలో నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండల అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్ నర్మద సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలతో పాటు పేదలు, రైతులు, మహిళల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నూతన సర్పంచ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన నాయకత్వంతో గ్రామంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందనే ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తం చేశారు.




కొండమల్లేపల్లి మండల పరిధిలోని దంజీలాల్ తండ గ్రామంలో నూతన సర్పంచుగా రామావత్ రాము, ఉప సర్పంచుగా రామావత్ దశరథ, వార్డు సభ్యులుగా రమావత్ గంలి, రమావత్ కృష్ణ, రమావత్ జగ్గీ, రామావత్ అనిత, ఆంబోతు లలిత లను సోమవారం ప్రత్యేక అధికారి జనార్దన్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ శంకర్ నూతన పాలకవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకవర్గం దంజీలాల్ తండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొలువు దీరింది. దంజీలాల్ తండ గ్రామ నూతన పాలకవర్గానికి స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ రమావత్ రాము మాట్లాడుతూ సర్పంచుగా ఐదేళ్ల సేవ చేయడానికి తనకు అవకాశం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరిస్తానన్నారు. ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో దంజిలాల్ తండా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

# మాటకు కట్టుబడిన ధర్మోజి గూడెం సర్పంచ్

## ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కోతుల బెడద నివారణకు రూ.లక్ష విరాళం

**చౌటుప్పల్ డిసెంబర్ 22(జనం సాక్షి)**
ఇచ్చిన మాటకు కట్టుబడి కోతుల బెడద నివారణకు ముందడుగు వేశాడు ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నరసింహ ప్రచారంలో భాగంగా గ్రామంలో గెలిచిన వెంటనే కోతుల బెడద నివారణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కోతుల బెడద నివారణకు హామీ ఇచ్చానని గుర్తు చేశారు. కోతుల బెడద నివారణలో భాగంగా తన సొంత నిధులు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా జువ్వి నరసింహ మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా తాను ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తానన్నారు. మొదటగా గ్రామాన్ని కోతల బెడద నుంచి పూర్తిగా సంరక్షించడానికి బాధ్యతగా తీసుకున్నానన్నారు.



## సోలిపురం నూతన సర్పంచ్ నకిరకంటి మురళీకృష్ణకు ఘనసన్మానం

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి

**మునుగోడు డిసెంబర్22(జనంసాక్షి):**
మునుగోడు మండల పరిధి సోలిపురం నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ నకిరేకంటి మురళి కృష్ణ గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ నన్ను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన నా గ్రామ ప్రజలకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని,గ్రామ అభివృద్ధి కోసం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామంలోని సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేసుకుంటామని వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వంశీ, నకిరకంటి ప్రభాకర్,చెనగోని స్వామి, ఇరిగి శ్రీను,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త తండా సమగ్రాభివృద్ధికి కృషి

**సూర్యాపేట (జనంసాక్షి):**
కొత్త తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కొత్త తండా గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన ధారవత్ వెన్నెల పాండు నాయక్అన్నారు.సోమవారం కొత్త తండా నూతన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేరుస్తానని అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ వాగ్యా నాయక్, గూగులోతు లింగానాయక్, బదావత్ నరేష్, బానోతు రవి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలిచ్చిన అధికారాన్ని సేవకే వినియోగించాలి

### పంచాయతీలకు నిధులు, విధులు పెంచాలి - సీపీఐ నేత రావి శివరామకృష్ణ

**కారేపల్లి , డిసెంబర్22(జనంసాక్షి) :**
ప్రజా సేవకే అధికారాన్ని వినియోగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ అన్నారు. కారేపల్లి మండలం బాజుమల్లయిగూడెం సర్పంచ్ గా ఎన్నికైన కోరం కోటమ్మ, ఉపసర్పంచ్ పోతురాజు ఉపేంద్ర, పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా రావి శివకృష్ణ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరు కలిసి పనిచేయాలని గ్రామ అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు అవసరమన్నారు. గ్రామపంచాయతీలు స్వేచ్ఛా పని చేయాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు నిధులు, విధులు పెంచాలని డిమాండ్ చేశారు. బాజుమల్లాయిగూడెం లో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం నూతన పాలకవర్గం కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కారేపల్లి మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, ఏఐటీయూసీ నాయకులు వీరు నాయక్, దుద్దుకూరు వెంకటేశ్వరరావు, రాయల రామారావు, భాగం వెంకన్న, బమ్మగాని మహేష్, పుసులూరి రాంబాబు, రాజు, వార్డు సభ్యులు ఈసాల వెంకటేశ్వర్లు, కోరం రాధా, జార కోటమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.



## కొలువు తీరిన కొత్త సర్పంచ్‌లు

**కారేపల్లి , డిసెంబర్22(జనంసాక్షి) :**
కారేపల్లి మండలంలోని 41 గ్రామపంచాయతీల సర్పంచ్‌లు సోమవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రజలు, గ్రామ పెద్దలు, అధికారుల సమక్షంలో సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు సర్పంచ్, ఉపసర్పంచులతో పాటు వార్డు సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం సర్పంచులు తమ కుర్చీలలో ఆసీనులై బాధ్యతలు స్వీకరించారు. కొత్త తండా గ్రామపంచాయతీ సర్పంచుగా కారేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్ బీఆర్ఎస్ నుండి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకైనారు. దారావత్ మంగీలాల్ తన పాలకవర్గ సభ్యులతో కలిసి అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంగీలాల్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ఏకగ్రీవం చేసిన గ్రామ పంచాయతీ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీని జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

### మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో విశేష కార్యక్రమాలు

**హాలియా, డిసెంబర్ 22 జనంసాక్షి:**
నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాలధారుల పడిపూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నోముల భగత్ ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా మండపం ఆకర్షణగా నిలిచింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారు.





## కొలువుదీరిన కొత్త సర్పంచులు

### నియోజకవర్గ వ్యాప్తంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు

**హాలియా జనం సాక్షి డిసెంబరు 22**
గడచిన పంచాయతీ ఎన్నికల్లో విజయ బావుటా ఎగరవేసి గ్రామ పాలనను చేజిక్కించుకున్న సర్పంచులు నాగార్జునసాగర్ నియోజకవర్గంగా సోమవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. మండల అభివృద్ధి అధికారి సుజాత కొత్త సర్పంచ్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇబ్రహీంపేట గ్రామ సర్పంచ్ గా ఎడవల్లి వంశీకృష్ణ పదవీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించారు. వీరితోపాటు అనుముల మండలంలోని 23 గ్రామ పంచాయతీల సర్పంచులతో పాటు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు పదవి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఎన్జీవోఎస్ ఈసీ మెంబర్ గా శ్యామల

**కారేపల్లి , డిసెంబర్22(జనంసాక్షి) :**
టిఎన్జీవోఎస్ మెడికల్ ఫోరం ఈసీ మెంబర్ గా కారేపల్లి మండల పరిధిలోని గాంధీనగర్ సబ్ సెంటర్లో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న శీలం శ్యామల ఎన్నికయ్యారు. ఖమ్మం నగరంలోని టీఎన్జీవోఎస్ ఫంక్షన్ హాల్లో మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఎన్నికలు సోమవారం జరిగాయి. ఇందులో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ హెల్త్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మా వంతుగా కృషి చేస్తామన్నారు. ఈసీ మెంబర్ గా ఎన్నికైన శ్యామలను వైద్యాధికారి ప్రబంధ, సూపర్వైజర్ సూర్యం, తోటి ఉద్యోగులు శాలువాతో సన్మానించారు.



## ప్రమాణ స్వీకారం చేసిన శక్రుతండ సర్పంచ్

**దేవరకొండ, డిసెంబర్ 22(జనం సాక్షి)**
దేవరకొండ మండలంలోని శక్రుతండ గ్రామ సర్పంచ్ గారామావత్ మోహన్ లాల్ మరియు ఉప సర్పంచ్ జ్యోతి. పాండు నాయక్ సోమవారం ప్రమాన స్వీకరింరం చేసి బాధ్యతలు స్వీకరించారు. గ్రామ సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ కీర్తి, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. అనంతరం నూతన పాలకవర్గానికి గ్రామ ప్రజలు పూలమాలతో గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ శుభ సందర్భంగా నూతన సర్పంచ్ మోహన్ లాల్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో గ్రామ సర్పంచ్గా అనుకున్నందుకు పేరు పేరు న ధన్యవాదములు తెలిపారు.తనను నమ్మి ఓటేసిన గ్రామ ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి, గ్రామాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు అందేటట్లు కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారంలో ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు తిరుపతి, రమేష్,లచ్చిరం,సక్రూ,నరేష్,లోకిలాల్, శంకర్,విజయ్,నరసింహ, కిషోర్,చందర్,రాంబాబు, సేవా,శ్యామ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కొలువు తీరిన నూతన గ్రామ పాలకవర్గాల ప్రమాణ స్వీకారం



**నూతనకల్ డిసెంబర్ 22 ( జనం సాక్షి)**
మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులచే ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్రామ ప్రత్యేక అధికారులు సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు.దీనితో నూతన గ్రామ పాలక వర్గం కొలువుదీరారు. అలుగునూరు కాస నరేందర్ యాదవ్,నూతనకల్ మహేశ్వరం మల్లికార్జున్,ఎర్ర పహాడ్ గాడుదుల లింగరాజు యాదవ్,దిర్శనపల్లి పాండవుల లింగన్న,పెదనెమిల సురకంటి లావణ్య మధు రెడ్డి,బికుమల్ల రామ సహాయం మమత అనుపమ్ రెడ్డి,మాచినపల్లి గుగులోతు కోటేష్ నాయక్ లింగంపల్లి మాదాసు చిన్న వెంకన్న,మిర్యాల అనంతుల శ్రీనివాస్,చిల్పకుంట్ల అంజపల్లి నరసమ్మ లక్ష్మయ్య, వెంకేపల్లి ఇమ్మడి జయకుమార్, యడవల్లి జటంగి సరిత కృష్ణ యాదవ్,తాళ్లసింగారం జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్,టీక్యా తండ లావుడ్య జ్యోతి సుధాకర్, బక్కహేమ్లా తండా గుగులోతు కృష్ణ నాయక్,సోమ్లా తండా గుగులోత్ దీప శంకర్ నాయక్,కొత్త తండా బానోతు శ్రీను లు నూతన సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులు మాట్లాడుతూ గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేసి గ్రామాలను సస్యశ్యామలంగా అన్ని రంగాలలో ముందుండేలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు,ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామ సర్పంచుగా 27 ఏళ్ల యువకుడు రామావత్ తులసిరామ్ నాయక్ సోమవారం ప్రమాణస్వీకారం చేసి సర్పంచుగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామానికి సేవ చేయడానికి గ్రామ సర్పంచుగా అవకాశం కల్పించిన ప్రజలకు, యువతకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుగా ఐదేళ్లు మా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తూ గ్రామ అభివృద్ధికి తన వంతుగా విశేషంగా కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలన్నీ సమిష్టిగా నిర్ణయం తీసుకొని సమస్యల పరిష్కారం కోసం ముందుకెళ్తానన్నారు. ప్రభుత్వ సహకారంతో చెన్నారం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. నూతన సర్పంచు రామావత్ తులసిరాం ప్రమాణ స్వీకార సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆత్మీయులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, యువత భారీగా పాల్గొని యువ సర్పంచుకు శుభాకాంక్షలు అభినందనలు తెలుపుతూ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రమాణ స్వీకార అనంతరం గ్రామ ప్రజలకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేశారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



## గింజుపల్లి రఘు ను సన్మానించిన ఖానాపురం పాలకవర్గం..

కోదాడ (జనం సాక్షి):
ఖానాపురం స్వతంత్ర అభ్యర్థి కంటు లాజర్ సర్పంచ్ గా, ఆయన ప్యానల్ గెలవడంలో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు కీలక పాత్ర పోషించారని సర్పంచ్ లాజర్, ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్ వార్డు మెంబర్లు పేర్కొన్నారు. సోమవారం పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం అనంతరం రఘును వారు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ, గ్రామఅభివృద్ధిలో భాగంగా ప్రజలు మంచి వ్యక్తిని సర్పంచ్ గా ఎన్నుకున్నారని కొనియాడారు. లాజర్ సారథ్యంలో గ్రామం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తప్పనిసరిగా మాజీ సర్పంచ్ గా ఉన్న అనుభవం దృష్ట్యా లాజరుకు పరిపాలనపరంగా సలహాలు సూచనలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గ్రామ పెద్దలు యువత మహిళలు పాల్గొన్నారు.



## ప్రజలకు అందుబాటులో ఉండి పాలన సాగిస్తాం

### సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి

**మేళ్లచెరువు, డిసెంబర్ 22 (జనంసాక్షి):**
నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల మన్ననలను పొందే విధంగా పాలన సాగిస్తానని నూతన సర్పంచి బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని మేళ్లచెరువు మేజర్ గ్రామపంచాయతీలో గెలిచిన బిఆర్ఎస్ సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి సోమవారం పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలోనే అతిపెద్దదైన మేళ్లచెరువు గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ గా గెలిపించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.తన గెలుపుకై కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా, కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీలో చాలా సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలన్నిటిని కూడా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. సొంతంగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని నెరవేర్చే విధంగా, గ్రామపంచాయతీ ప్రజలు, యువకులతో కలిసి పని చేస్తానని అన్నారు. సమస్య ఏదైనా దాన్ని పరిష్కరించే విధంగా గ్రామపంచాయతీ పరిధిలో తన వంతు సహాయ సహకారాల అందిస్తామని తెలిపారు.

## ఎన్నికల వరకే రాజకీయం తర్వాత అందరూ కలిసి పని చేయాలి



**ఆత్మకూర్ ఎస్ (జనంసాక్షి):**
ఎన్నికల వరకే రాజకీయమని తర్వాత అన్ని పార్టీలు కలసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని కందగట్ల గ్రామంలో జరిగిన గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఎలక్షన్ తర్వాత ఒకటిగా కలిసిమెలిసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అందరి సలహాలు సూచనలు తీసుకొని సర్పంచ్ గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ గా శిగ నాగమణి శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గా పోల్దాస్ రాధా, వార్డ్ మెంబర్లను వేణారెడ్డి సన్మానించారు.

# ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును ఉపసంహరించుకోవాలి

## సిపిఎం ఆధ్వర్యంలో బిల్లు పత్రాల దగ్ధం

**నూతనకల్ డిసెంబర్ 22( జనం సాక్షి)**
కేంద్రంలో అధికారంలో వున్న బిజేపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన జి రామ్ జి బిల్లు వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ బిల్లునుఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చిల్పకుంట్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ కొత్త బిల్లును వ్యతిరేకిస్తూ బిల్లు పత్రాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని,ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. ఉపాధి హామీ పథకానికి ఉన్నమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరు మార్చి జి రాంజీ పేరు పెట్టడం సమంజసం కాదన్నారు. ప్రతి కుటుంబానికి100 రోజుల పని నుండి 125 రోజులు పెంచుతున్నామని ఎన్ డి ఏ ప్రభుత్వం పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు అన్నారు.జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్త పథకం రూపంలోకి మార్పు చేశారని ఆయన విమర్శించారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రాంజీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చుటమే అన్నారు. దీనివల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు. పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ



బిల్లులో ఎత్తివేశారని, ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయం అని అన్నారు. 2004 లో సిపిఎం వామపక్ష పార్టీల మద్దతుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై వత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం, వామపక్ష పార్టీలు తీసుకువచ్చాయని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చి చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని అన్నారు. తక్షణమే జీ రామ్ జీ బిల్లును ఉపసంహరించు కొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సామ సురేందర్ రెడ్డి, తొట్ల లింగయ్య, బొజ్జ శ్రీను, అంజన్ పల్లి లక్ష్మయ్య, బత్తుల తిరుమలేష్, పులసరి వెంకట ముత్యం, బత్తులరవి తదితరులు పాల్గొన్నారు.



# సంతోష్ యాదవ్ అను నేను...



## యరగండ్లపల్లి సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం...

### జనసంద్రంగా మారిన ప్రాంగణం

- గ్రామ సేవకుడు తమ అభిమాన నాయకునికి పోటీపడి మరి సన్మాన కార్యక్రమం
- మొదటి రోజు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన యరగండ్లపల్లి సర్పంచ్ సంతోష్ యాదవ్
- 7 లక్షల 50 వేల విలువచేసే అంబులెన్స్... గ్రంథాలయం గ్రామపంచాయతీకి అందజేత

**మర్రిగూడ, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల లో బిఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించిన వల్లముల సంతోష్ యాదవ్ ప్రమాణ స్వీకారం మహోత్సవం కళాకారుల బృందాలతో, డప్పు చప్పుళ్లతో ఊరంతా దద్దరిల్లి పోయింది. బిఆర్ఎస్ పార్టీ పాటలతో, కళాకారుల నృత్యాలతో అభిమానుల మధ్యసంతోష్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు.

**నల్లగొండ జిల్లా వ్యాప్తంగా యరగండ్లపల్లి సర్పంచ్ ఎన్నిక తీవ్ర చర్చనీయా అంశంగా మారింది.**

నిత్యం ప్రజల్లో మెదిలే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వల్లంల సంతోష్ కు ప్రజలు సర్పంచ్ బాధ్యతలు అప్పజెప్పారు. ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా గ్రామ అభివృద్ధికి పాటుపడే, సంతోష్ యాదవ్ కు జనం నీరాజనాలు పడుతున్నారు. నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే సంతోష్ యాదవ్, ప్రమాణ స్వీకారాన్ని గ్రామ ప్రజలు సంభరంలా జరుపుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలు ఇచ్చిన హామీలను ప్రమాణ స్వీకారం రోజే రెండు హామీలను నెరవేర్చడం పట్ల నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చర్చని అంశంగా మారింది. 7,50,000తో అంబులెన్స్ మరియు గ్రంథాలయాన్ని గ్రామపంచాయతీకి అందజేశారు. ఇలాంటి నాయకుడు గ్రామపంచాయతీకి సర్పంచ్ గా రావడం తమ అదృష్టమని గ్రామ ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగన్. స్పెషల్ ఆఫీసర్ ఇరిగేషన్ ఏఈ శేఖర్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.





# సర్పంచ్ అను నేను

## నూతన సర్పంచ్‌లుగా పలువురు ప్రమాణస్వీకారం



- గ్రామ ప్రథమ పౌరుడు లేక.... రెండు సంవత్సరాల నిరీక్షణకు తెర
- 18 గ్రామపంచాయతీలలో కొత్త పాలకవర్గం కొలువుదీరింది
- గ్రామపంచాయతీలలో కొలువైన కొత్త పాలకమండలి
- రణరంగంలో గెలిచారు....ఇక ప్రజాక్షేత్రంలో గెలవాలి





**మర్రిగూడ, డిసెంబర్ 22 (జనం సాక్షి) :** మర్రిగూడ మండలంలో గ్రామపంచాయతీలలో సోమవారం నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. మర్రిగూడ మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో అధికారులు గెలుపొందిన సర్పంచ్ వార్డ్ నెంబర్ల తో ప్రమాణస్వీకారం నిర్వహించారు. రెండు సంవత్సరాల నిరీక్షణకు నేటితో తెర పడనుంది. రణరంగంలో గెలిచారు ఇక ప్రజాక్షేత్రంలో గ్రామపంచాయతీలను అభివృద్ధి పదంలోకి తీసుకెళ్లి గెలవవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేటితో ప్రత్యేక అధికారుల పాలన ముగియనుంది గ్రామపంచాయతీలలో సర్పంచ్ లేక రెండేళ్ల నుంచి అభివృద్ధి కొంటుపడింది. సర్పంచులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడవలసిన అవసరం ఏర్పడింది. గ్రామాలలో ఆపదొస్తే ఎవరు దిక్కుని చూడవలసిన అవసరం ఏర్పడింది.పరిపాలన ప్రత్యేక అధికారులు. గ్రామపంచాయతీ కార్యదర్శుల నిర్వహించడంతో ప్రభుత్వం నుంచి నిధులు రాక అధికారులు తీవ్ర ఇబ్బందులు గురి అయ్యారు. తప్పనిసరి పరిస్థితులలో తమ జీతభత్యాలనుండి పైసలు ఖర్చు చేస్తూ గ్రామాలలో అత్యవసరమైన పనులను చేయించవలసి వచ్చింది. బిల్లులు లాగా తీవ్ర ఇబ్బందులు పడ్డ గ్రామపంచాయతీ కార్యదర్శులు పడ్డ బాధలన్నీ నేటితో విముక్తి కానుంది.